# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 09-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 105 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## అక్రమార్కులపై సమరశంఖం పూరించిన కలం వీరుడు రామోజీరావు

- రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించిన జీవీ ఆంజనేయులు

➤ మిగతా 5వ పేజీలో..

## నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి.. ఏఐఎస్ఎఫ్

➤ మిగతా 5వ పేజీలో..

# మీడియా దిగ్గజం రామోజీ కన్నుమూత



- అస్వస్థతలో ఆస్పత్రిలో తుదిశ్వాస
- ఫిలిం సిటీకి భౌతిక కాయం తరలింపు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం
- ఘనంగా నివాళి అర్పించిన ప్రముఖులు

హైదరాబాద్,జూన్8 ( నిజం చెపుతాం న్యూస్ )తెలుగు పత్రికా రంగంలో విప్లవం సృష్టించిన అక్షరం రాలిపోయింది. అనంతలోకాలకు ఎగిపోయింది. మహోన్నత పత్రికా సామ్రాజ్యాన్ని ప్రజలకు అందించిన రామోజీరావు అనంతలోకాలు వెళ్లిపోయారు. శనివారం తెల్లావారు జామున రామోజీరావు అస్తమయం చెందారు. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు ఆయనను నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివదేహాన్ని తరలించారు. 1936, నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. చిననాటినుంచే విలక్షణ, సృజనాత్మకత కలిగిన ఆయన.. ఈనాడు దినపత్రికను ప్రారంభించి సంచలనం సృష్టించారు. 1974, ఆగస్టు 10న విశాఖపట్టణంలో ఈనాడును ప్రారంభించారు. అనంతరం సితార సినీ పత్రిక, ఈటీవీ చానళ్లను కూడా తీసుకొచ్చి మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫిల్మ్ సిటీని నిర్మించారు. సినిమా మొత్తాన్ని అక్కడే షూటింగ్ చేసుకునేలా సకల వసతులు కల్పించారు. ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం వ్యక్తం చెబుతున్నారు. రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించారని గుర్తుచేశారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ప్రకటించారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. సీడబ్ల్యూసీ సమావేశంలో కోసం రేవంత్ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ ఆదేశాలు జారీచేశారు. ఇదిలావుంటే ఫిలిం సిటీకి తరలివచ్చిన ప్రముఖ నేతలు రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

## రామోజీ మహత్తర దార్శనికుడు

- మీడియాను విప్లవాత్మకంగా మార్చిన యోధుడు
- ఆయన మృతి పత్రికా రంగానికి తీరని లోటు
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ
- సంతాపం తెలియచేసిన రాజ్‌నాథ్, ఖర్గే,మమత తదితరులు

న్యూఢిల్లీ,జూన్8 ( నిజం చెపుతాం న్యూస్ )మీడియా దిగ్గజం రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మోదీ రామోజీరావుకు నివాళులు ప్రకటించారు. భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన సహకారం జర్నలిజం, సినిమా ప్రపంచంలో చెరగని ముద్ర వేసిందన్నారు. రామోజీ అవిశ్రాంత ప్రయత్నాల కారణంగా మీడియా, వినోద ప్రపంచంలో ఎన్నో ఆవిష్కరణలు, కొత్త ప్రమాణాలు నెలకొల్పారని వెల్లడించారు. ఈ క్రమంలో రామోజీరావు మృతికి సంతాపం తెలుపుతూ భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడని ప్రధాని మోదీ అభివర్ణించారు. దీంతోపాటు

➤ మిగతా 2వ పేజీలో..

# నేడు ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం

- మోడీతో ప్రమాణం చేయించనున్న రాష్ట్రపతి
- ప్రమాణస్వీకారోత్సవానికి ముస్తాబైన రాష్ట్రపతి భవన్
- సాయంత్రం 7.15 గంటలకు ప్రమాణ కార్యక్రమం
- ఢిల్లీ అంతటా భద్రత కట్టుదిట్టం..కమెండోల పర్యవేక్షణ
- ఢిల్లీకి చేరుకుంటున్న విదేశీ ప్రముఖులు



న్యూఢిల్లీ,జూన్8( నిజం చెపుతాం న్యూస్ ) : నరేంద్రమోదీ మూడోసారి భారతదేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆయన ప్రధానిగా ప్రమాణం చేస్తారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు కూడా ప్రమాణం చేస్తారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని, మంత్రులతో ప్రమాణం చేయిస్తారు. మోడీ వరుసగా మూడోసారి ప్రమాణం చేయడం ద్వారా తొలిప్రధాని నెహ్రూ రికార్డును సమం చేయబోతున్నారు.

ఇప్పటికే 2014, 2019ల్లో ఆయన రెండు పర్యాయాలు ప్రధానిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మరోసారి ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టడంతో.. ఎన్డీఏ ఎంపీలంతా కలిసి మోదీని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. దాంతో ఆయన మూడోసారి పీఎంగా ప్రమాణ స్వీకారం చేసేందుకు సిద్ధమయ్యారు.

➤ మిగతా 2వ పేజీలో..





# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్ రెడ్డి

### కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకలకు అభినందనలు

న్యూఢిల్లీ,జూన్8( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీతో భేటీ సీఎం రేవంత్ రెడ్డి అయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం, పార్టీలో తాజా రాజకీయ పరిణామాలు ఇతర అంశాలపై చర్చించనున్నారు. ఢిల్లీలో జరిగే సీడబ్ల్యూసీ సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. ఈ క్రమంలోనే ఆయన పార్టీ నేతలతో మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు మంత్రివర్గాన్ని విస్తరించలేదు. ఇదిలావుంటే పార్టీ మంచి ఫలితాలు సాధించినందుకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకలను సిఎం రేవంత్ అభినందించారు. ఇదిలావుంటే తెలంగాణలో నామినేటడె పోస్టుల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియనున్న నేపథ్యంలో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కొత్త అధ్యక్షుడి ఎంపికపై చర్చించనున్నట్లు సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ వ్యవహారాల

➤ మిగతా 2వ పేజీలో..

## లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేతగా రాహుల్‌గాంధీ

- సీడబ్ల్యూసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం
- రాహుల్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు ఆదరణ
- ఎన్నికల్లో ఎన్నో రకాలుగా అడ్డంకులు సృష్టించారు
- అయినా కాంగ్రెస్ ధైర్యంగా నిలబడి గెలిచింది
- సమావేశ వివరాలను వెల్లడించిన కెసి వేణుగోపాల్

2

## నేడే గ్రూప్ 1 ప్రిలిమ్స్

- పరీక్ష రాయనున్న 4 లక్షలకు పైగా అభ్యర్థులు
- ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష

హైదరాబాద్: జూన్8( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రేపు నిర్వహించనుంది.. ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పరీక్ష జరగనుంది. దీనికోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది..అభ్యర్థులు ఉదయం 10 గంటలలోపు ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు తెలిపారు. పది తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించబోమని పేర్కొన్నారు.




## పర్యాటక కేంద్రంగా బుద్ధవనం అభివృద్ధి

### బుద్ధవనాన్ని సందర్శించిన మంత్రి జూపల్లి

నల్గొండ,జూన్8ఎ( నిజం చెపుతాం న్యూస్ )

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బుద్ధవనాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. టూరిజం ప్రమోషన్‌లో భాగంగా నాగార్జున సాగర్‌లోని బుద్ధవనాన్ని మంత్రి జూపల్లి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో

➤ మిగతా 2వ పేజీలో..

## నూతనంగా తేజ పిల్లల హాస్పిటల్..

➤ మిగతా 3వ పేజీలో..

### ప్రారంభించిన డాక్టర్ జాస్తి సుబ్బారావు

- కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు కోదాడలో అందుబాటులోకి ..

## కోదాడ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో గేట్ వే క్రికెట్ లీగ్ 2024 ప్రారంభం

➤ మిగతా 3వ పేజీలో..

# రామోజీ మహత్తర దార్శనికుడు

➢ మొదటి పేజి తరువాయి

ఆయనతో మాట్లాడటం, ఆయన నుంచి ప్రయోజనం పొందే అవకాశాలు లభించడం నా అదృష్టమని మోదీ అన్నారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అసంఖ్యాక అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు చెప్పారు. ఆయన మృతి దిగ్భ్రాంతికి గురిచేసినట్లు తెలిపారు. ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సంతాపం ప్రకటించారు. రామోజీరావు మృతితో దేశం ఓ మీడియా దిగ్గజాన్ని కోల్పోయిందన్నారు. 'రామోజీ మరణంతో మీడియా, వినోద రంగం ఓ టైటాన్‌ను కోల్పోయింది. రామోజీరావు ఓ వినూత్న వ్యాపారవేత్త. ఈనాడు వార్తా పత్రిక, ఈటీవీ న్యూస్ నెట్‌వర్క్, రామోజీ ఫిల్మ్ సిటీ సహా అనేక సంస్థలను స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించారు. తన దూరదృష్టితో ఎన్నో విజయాలు సాధించి సమాజంలో చెరగని ముద్రవేశారు. మీడియా, సినీ పరిశ్రమలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. పద్మవిభూషణ్ అందుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు నా 'ప్రగాఢ సానుభూతి' అని రాష్ట్రపతి ముర్ము తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రామోజీరావు మృతి పట్ల భాజపా, కాంగ్రెస్ అగ్రనేతలు రాజ్‌నాథ్‌సింగ్, మల్లికార్జున ఖర్గే సంతాపం ప్రకటించారు. రామోజీరావు మరణం మీడియా, సినీ రంగానికి తీరని లోటని కేంద్ర రక్షణ శాఖ

మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. మీడియా, చలనచిత్రాల రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాత్రికేయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొనియాడారు.

సినీ నిర్మాతగా, మీడియా సంస్థల అధినేతగా, విద్యావేత్తగా రామోజీరావు అనేక సేవలు అందించారని, ఆయన మరణం విచారకరమన్నారు. మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దూరదృష్టి గల వ్యక్తి రామోజీరావు అని అన్నారు. సినిమా, పాత్రికేయ రంగానికి విశేష కృషి చేశారని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఖర్గే ప్రకటించారు. ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుమృతి పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు రామోజీరావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'ఈనాడు గ్రూప్, ఈటీవీ నెట్‌వర్క్, ఫిల్మ్ సిటీ వ్యవస్థాపకులు రామోజీరావు మరణవార్త దిగ్భాం÷-రతికి గురిచేసింది. కమ్యూనికేషన్ ప్రపంచానికి ప్రత్యేకంగా తెలుగు మీడియాకు ఆయన దార్శనికుడు. ఆయన గురించి నాకు బాగా తెలుసు. మంచి పరిచయం ఉంది. ఓసారి ఫిల్మ్‌సిటీకి నన్ను ఆహ్వానించారు. ఫిల్మ్‌సిటీ సందర్శన మధురానుభూతి నాకు ఇంకా గుర్తుంది. ఆ జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని దీదీ పోస్ట్ పెట్టారు.

# నేడు ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం

➢ మొదటి పేజి తరువాయి

సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ పార్లమెంటరీ పార్టీ తన నాయకుడిగా ఎన్నుకున్న తర్వాత జూన్ 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని నరేంద్ర మోదీని తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అధికారికంగా కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే గెలుపుతో మూడోసారి ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. 2014, 2019లో కాకుండా ఈ సారి మ్యాజిక్‌ఫిగర్(272)ని బీజేపీ స్వతహాగా సాధించలేకపోయింది. 240 సీట్ల వద్దే ఆగిపోయింది. దీంతో కూటమిలోని తెలుగుదేశం(టీడీపీ), జనతాదళ్ యునైటెడ్(జేడీయూ), శివసేన కీలకంగా మారాయి. మొత్తం 543 ఎంపీ సీట్లలో ఎన్డీయేకి ప్రస్తుతం 293 ఎంపీ బలం ఉంది. ఇదిలా ఉంటే మోడీ 3.0 సర్కార్‌లో మిత్రపక్షాలకు బెర్తులు ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం.. చంద్రబాబు నాయుడు టీడీపీకి నాలుగు మంత్రిత్వ శాఖలు, నితీష్ కుమార్ జేడీయూకి 2 మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం దాదాపుగా ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జేడీయూ నుంచి ఇద్దరు సీనియర్ నేతలైన లాలన్ సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్ల పేర్లను ప్రతిపాదించింది. ప్రస్తుతం టీడీపీకి 16, జేడీయూకి 12 సీట్లు ఉన్నాయి. ఇదిలావుంటే అనధికార సమాచారం మేరకు మోడీతో పాటు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా తదితరులు ప్రమాణం చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ అంతటా భద్రతను కట్టుదిట్టం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తున్న తొలి వ్యక్తిగా నరేంద్రమోదీ గుర్తింపు పొందారు. ప్రమాణస్వీకారం నేపథ్యంలో రాష్ట్రపతి భవన్ పరసరాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. అదేవిధంగా భద్రతా కారణాల రీత్యా ఢిల్లీని నో ఫ్లై జోన్‌గా కూడా ప్రకటించారు. డ్రోన్‌లు, పారా గ్లైడర్‌లు, ఎయిర్ బెలూన్స్ లాంటివి ఎగుర వేయకుండా నిషేధం విధించారు. కాగా మోదీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్, మాల్దీవ్స్ తదితర దేశాల అధినేతలు హాజరుకానున్నారు. దీంతో భద్రత కోసం పలు ప్రాంతాల్లో రహదారులన్నింటిని మూసివేయనున్నారు. ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. ఐదు కంపెనీల పారామిలిటరీ బలగాలు, కమాండోలు, డ్రోన్లు, స్నిపర్లతో బహుళ స్థాయి భద్రతను ఏర్పాటు

చేస్తున్నారు. మూడోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోదీ రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం రాత్రి 7.15 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం లో భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన ప్రముఖుల కూడా పాల్గొనబోతున్నారు. దీనిలో సార్క్ దేశాల అతిథులను ఆహ్వానించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరవుతున్నప్పుడు అతిథులకు హోటల్‌కు వెళ్లే మార్గం పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. ఇది కాకుండా పొరుగు దేశాలైన భూటాన్, మాల్దీవులు, శ్రీలంక, నేపాల్, మారిషస్, సీషెల్స్ దేశాల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. అతిథులందరి భద్రత కోసం తాజ్, లీలా, ఐటీసీ మౌర్య, క్లారిడ్జ్ వంటి హోటళ్లను ఇప్పటికే భద్రత పరిధిలోకి తీసుకున్నారు. ఢిల్లీలో జరగనున్న ఈ ప్రమాణ స్వీకారోత్సవ భద్రతకు సంబంధించి పారామిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీసులతో పాటు కమాండోలను రాష్ట్రపతి భవన్‌తో పాటు పలు కీలక ప్రదేశాల చుట్టూ మోహరిస్తామని భద్రతా అధికారి తెలిపారు. ఇదిలావుంటే నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ఢిల్లీ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో ఆమెకు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఒకరోజు ముందుగానే శనివారం ఆమె ఢిల్లీ వచ్చారు. విమానాశ్రయానికి చేరుకున్న షేక్ హసీనాకు.. అధికారులు ఘనస్వాగతం పలికారు. విదేశీ వ్యవహారాల శాఖ వెల్లడించిన వివరాల మేరకు.. మోడీ ప్రమాణ స్వీకారోత్సవానికి శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే, మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు, నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహల్ ప్రచండ, మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్, భూటాన్ ప్రధాని తోబ్గే తదితర విదేశీ ప్రముఖులు హాజరుకానున్నారు. .ఆదివారం సాయంత్రం 7.15 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. జీ20 సమావేశాల తరహాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక ప్రమాణస్వీకారం అనంతరం రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ము విందు ఏర్పాటు చేశారు.

# లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేతగా రాహుల్‌గాంధీ

- సీడబ్ల్యూసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం
- రాహుల్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు ఆదరణ
- ఎన్నికల్లో ఎన్నో రకాలుగా అడ్డంకులు సృష్టించారు
- అయినా కాంగ్రెస్ ధైర్యంగా నిలబడి గెలిచింది
- సమావేశ వివరాలను వెల్లడించిన కెసి వేణుగోపాల్




న్యూఢిల్లీ,జూన్8(నిజం చెపుతాం న్యూస్

కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీని ఆ పార్టీ లోక్‌సభ పక్ష నేతగా బాధ్యతలు చేపట్టాలని సీడబ్ల్యూసీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తెలిపారు. శనివారం నాడు ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ అయ్యింది. సుమారు మూడు గంటల పాటు ఈ సమావేశం సాగింది. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల గురించి కేసీ వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు. సిడబ్ల్యూసీ సమావేశంలో లోక్‌సభ ఎన్నికలపై, ఎన్నికల ఫలితాలపై చర్చించామన్నారు. సీబీఐ, ఈడీ సంస్థలతో కాంగ్రెస్ నేతలను బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని చెప్పారు. కాంగ్రెస్ పని అయిపోయిందని చాలా మంది కామెంట్స్ చేశారని.. ఎగ్జిట్ పోల్స్‌పై పోరాటం చేశామని కేసీ వేణుగోపాల్ చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి ఎజెండాను పక్కదోవ

పట్టించే విధంగా వ్యవహరించారని కేసీ విమర్శించారు. మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన కృషిని సీడబ్ల్యూసీ సమావేశంలో అభినందించామన్నారు. ఓట్లేసిన ప్రజలకు కాంగ్రెస్ నేతలు అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అన్నీ అబద్దాలు చెప్పారని కేసీ వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ఈ సమావేశంలో కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపింది. రాహుల్ గాంధీ చేసిన రెండు యాత్రలు కాంగ్రెస్ గెలుపునకు కలిసి వచ్చాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. తమతో కలిసి వచ్చిన కూటమి నేతలకు సైతం కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపింది. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో కాంగ్రెస్ ముందుంటుందని కేసీ వేణుగోపాల్ ఉద్ఘాటించారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఉండాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుక్విందర్ సింగ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తదితర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోక్ సభ ప్రతిపక్ష నేతను ఎన్నుకోవడంతోపాటు పలు అంశాలపై చర్చించారు. సార్వత్రిక ఎన్నికల్లో కేరళలోని వాయనాడ్ సీటును, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ స్థానాల్లో ఘన విజయం సాధించిన రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేతగా ప్రతిపాదించారు. త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ తెలిపారు. పార్లమెంటులో ప్రతిపక్షనేతగా నాయకత్వం వహించడానికి రాహుల్ సరైన వ్యక్తి అన్నారు. ఎన్నికల ప్రచారం, గ్యారంటీలపై కూడా సమావేశంలో చర్చించామన్నారు. ఎన్నికల సమయంలో బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేసినా, కాంగ్రెస్ నేతలను బెదిరించినా.. బీజేపీకి గట్టి పోటీ ఇచ్చామన్నారు. రాజ్యాంగం, ప్రజస్వామ్యాన్ని రక్షించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు యోధుల్లా పోరాడారని కేసీ వేణుగోపాల్ అన్నారు.

# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్ రెడ్డి

➢ మొదటి పేజి తరువాయి

ఇన్‌ఛార్జ్ దీపదాస్ మున్సి కూడా పాల్గొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీ చంద్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఇతర నేతలు కూడా హాజరు అయ్యారు. మంత్రివర్గ విస్తరణ జరిగితే తనకు అత్యంత సన్నిహితులకు అవకాశం ఇవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. గత ఎన్నికల్లో అందరికీ సీట్లు ఇచ్చే అవకాశం లేదు. అలాంటి వారికి ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించి మంత్రివర్గంలోకి తీసుకుంటామని గతంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ఇద్దరు ముగ్గురు నేతలను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. అందుకు తగ్గట్టుగానే పార్టీ అగ్రనాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభిస్తే తదుపరి ప్రక్రియను పూర్తి చేసేందుకు రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారు.

## పర్యాటక కేంద్రంగా బుద్ధవనం అభివృద్ధి

➢ మొదటి పేజి తరువాయి

ఆవిష్కరించేలా నాగార్జునసాగర్‌లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించారని చెప్పారు. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బౌద్ధ టూరిజం సర్క్యూట్‌లో తెలంగాణలోని బుద్ధవనాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. భారతదేశానికి, ప్రపంచానికి బౌద్ధ వారసత్వం, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. నాగార్జున సాగర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఇదిలావుంటే ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మరణం పట్ల మంత్రి జూపల్లి కృష్ణారావు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని భగవంతుణ్ని ప్రార్థించారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. తన జీవితపర్యంతం విలువలు, నిబద్ధత, క్రమశిక్షణ, అత్యున్నత నాణ్యత ప్రమాణాలు, నైతిక విలువలు పాటిస్తూ

అందరికీ ఆదర్శంగా నిలిచిన మహనీయుడని అన్నారు. పత్రికా, సామాజిక రంగాల్లో చేసిన కృషిని, అందించిన సేవలను మంత్రి కొనియాడారు. తెలుగు పత్రిక, టెలివిజన్ రంగంలో కొత్త ఒరవడిని సృష్టించిన సృజనాత్మక రూపశిల్పి రామోజీరావు అని, ఆయన లేనీ లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు.

## నేడే గ్రూప్ 1 ప్రిలిమ్స్

➢ మొదటి పేజి తరువాయి

పది తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించబోమని అధికారులు పేర్కొన్నారు. మొత్తం 897 పరీక్ష కేంద్రాల్లో 4.03 లక్షలమంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు కీలక మార్గదర్శకాలను జారీ చేశారు.

అభ్యర్థులకు సూచనలు

అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు బూట్లు ధరించకుడదు, చప్పల్స్ మాత్రమే వేసుకోవాలి..

బయోమెట్రిక్ వేలిముద్ర వివరాల రికార్డింగ్ ఉన్న క్రమంలో అభ్యర్థులు తమ వేళ్లపై మెహెందీ లేదా ఏదైనా ఇతర ప్రింటెడ్ రంగులు ఉంచుకోరాదుకాలిక్యులేటర్‌లు, పేజర్‌లు, సెల్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, గడియారాలు తీసుకురావడం నిషేధంలాగ్ బుక్‌లు, లాగ్ టేబుల్‌లు, వాలెట్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్‌లు, ఆభరణాలు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు కూడా తీసుకురావద్దుఐడీకార్డు, హాల్ టిక్కెట్ తప్పనిసరిగా తెచ్చుకోవాలని, హాల్ టికెట్ ఫోటో సరిగా లేకుంటే మరొక ఫోటో తెచ్చుకోవాలని అధికారులు సూచించారు

## వినుకొండ నియోజకవర్గం మాల మహానాడు వర్కింగ్ అధ్యక్షులుగా కొట్టే వెంకట్రావు



వినుకొండ జూన్ 8 (నిజం చెపుతాం) వినుకొండ నియోజకవర్గం మాల మహానాడు వర్కింగ్ అధ్యక్షులుగా కొట్టే వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వినుకొండ మండలం గోనుగుంట్ల వారి పాలెం గ్రామానికి చెందిన కొట్టే వెంకట్రావును నియమించారు. వినుకొండ నియోజకవర్గ మాల మహానాడు వర్కింగ్ అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ చేతుల మీదగా శనివారం నియామక పత్రం అందజేశారు. జాన్ పాల్ మాట్లాడుతూ నేటి నుండి జాతీయ రాష్ట్ర జిల్లా కమిటీల పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ఉద్యోగులు మహిళలు విద్యార్థులు కార్మిక కర్షకులు కమిటీలుగా ఏర్పాటు చేయాలని మాలల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కొట్టా వెంకటరావు మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ కమిటీ మేరకు పనిచేస్తానని నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నమ్ము చేయకుండా కమిటీ కట్టుబడి పని చేస్తానని నాకు పదవి ఇచ్చినందుకుగాను కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయ్ కార్యదర్శి రాయని చిన్న వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఆటంకం కల్పిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి



రాష్ట్ర వైసీపీ కార్యదర్శి గిరజాల బాబు

రాజమహేంద్రవరం రూరల్: జూన్ 8 (నిజం చెపుతాం న్యూస్ కడియం)

అభివృద్ధి పనులకు ఆటంకం కల్పించే వారి పై చర్యలు తీసుకోవాలని బాధ్యతా సేవా సంస్థ అధ్యక్షులు గిరజాల బాబు కడియం పోలీసు అధికారులకు, తహసీల్దార్ కు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రమైన కడియం లో మండలానికి సంబందించిన వందలాదిమంది రైతులకు,వేలాదిమంది వినియోగదారులకు ప్రయోజనం చేకూరే విధంగా రైతు బజార్ నిర్మాణాన్ని అన్ని అనుమతులతో చేపట్టు నిమిత్తం, ఎన్నికల కోడ్ ముందే టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. సుమారు 63 లక్షల రూపాయల వ్యయంతో పనులు మొదలయ్యాయన్నారు.గత ఐదేళ్లు గా గ్రామ అభివృద్ధి ని అడ్డుకుంటున్న వారిలో కొందరు దురుద్దేశ్యంతో ఈ పనులు ఆపాలని ప్రయత్నము చేస్తున్నారన్నారు. ఎన్నికల కోడ్ నెపంతో అధికారుల పై ఒత్తిడి తెచ్చి పనులు నిలిపివేయించారని బాబు వెల్లడించారు. కోడ్ ముగిసిన నేపథ్యలో గుత్తేదారుడు తిరిగి పనులు ప్రారంభించడానికి సిద్ధం అవుతుండగా శనివారం ఉదయం ముగ్గురు కూలీలు షెడ్ల నిర్మాణం నిమిత్తం తీసిన గోతులను పూడ్చేస్తున్నారని సమాచారం తనకు తెలిసిందన్నారు. తాను అక్కడకు వెళ్లి అడ్డుకొని బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని అధికారులకు పిర్యాదు చేశానన్నారు.పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారని, ప్రజలు జరుగుతున్న పరిణామాలను పరిశీలించాలని, అభివృద్ధి నిరోధకులుని అడ్డుకోవాలని కోరుతున్నానన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ ఈదులమ్మ వార్షికోత్సవం

- పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ



సంస్థాన్ నారాయణపూర్ జూన్ 8 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మండలం కొత్తగూడెం గ్రామంలో శ్రీశ్రీ ముత్యాలమ్మ శ్రీశ్రీ ఈదమ్మ దేవతల తృతీయ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.అందులో భాగంగా ఈరోజు గణపతి పూజ బలిహరణ అమ్మవార్లకు ఒడిబియ్యం పోయడం అనంతరం బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ బోనాల కార్యక్రమములో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ముత్యాలమ్మ ఈదమ్మ దేవతల నూతన దేవాలయం నిర్మించుకొని మూడో సంవత్సరం సందర్భంగా తృతీయ వార్షికోత్సవాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని గ్రామ ప్రజలందరూ కూడా అమ్మవార్ల దీవెనలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టుగా ఆయన చెప్పారు గ్రామం కూడా మంచి అభివృద్ధి పదంలో రావాలని కోరుకున్నట్టు అని చెప్పారు అమ్మవారు బోనాల పండుగ సందర్భంగా పోతరాజు వేషాలతో బ్యాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపుగా అమ్మవార్ల దేవాలయానికి బయలుదేరి వెళుతున్నాయి ఈ సందర్భంగా గ్రామంలో నూతన వస్త్రాలు ధరించి ఒడిబియ్యం పోసుకోవడం జరిగింది.గ్రామం మొత్తం బంధుమిత్రులతో చాలా సందడిగా నెలకొంది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ఘనం అంజయ్య కురుమ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ నీళ్ల జంగయ్య కురుమ, మండల అధ్యక్షులు రాచకొండ లింగస్వామి,టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుపల్లి బీరయ్య కురుమ, ఉపసర్పంచ్ రాచకొండ లింగస్వామి,మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు చేసిన సేవలు మరువలేనివి..

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ

తుంగతుర్తి ప్రతినిధి రెడ్డి జూన్ 8 నిజం చెపుతాం

ఈనాడు సంస్థ గ్రూపుల యాజమాన్యం రామోజీరావు తన పత్రిక ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించి, రామోజీ ఫిలిం సిటీ ద్వారా ఎంతోమంది కి ఉపాధి కల్పించి సమాజంలో విస్తృతమైన సేవలు అందించిన ఘనత రామోజీరావుకి దక్కిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. శనివారం అనారోగ్యముతో చికిత్స పొందుతూ రామోజీరావు88 తుది శ్వాస విడిచినట్లు తెలుపుతూ, ఆయనకు సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో డి జె ఎఫ్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య మండల అధ్యక్షుడు గుండ గాని రాము గౌరవ అధ్యక్షులు పోలేపాక రామచంద్రు ఇరుగు సైదులు తడకమల రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగలు గోవర్ధన్ పెద్ద బోయిన అజయ్, రాంబాబు, గంగరాజు యాదవ్ కటకం వెంకటేశ్వర్లు కటకం సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన కే.కే.



హైదరాబాద్ ప్రతినిధి జూన్ 8 నిజం చెపుతాం

భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి రెండు లక్షల ఇరవై వేలకు పైచిలుకు మెజార్టీతో గెలవడం అభినందనీయమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు కొండగడప కృష్ణ కాంత్ శర్మ అన్నారు. శనివారం హైదరాబాదులో ఎంపీ నివాసంలో కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ గలుపు కోసం సాయ శక్తుల కృషిచేసిన తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అభినందనలు తెలిపారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



తాడమర్రి జూన్ 8 (నిజం చెపుతాం) మండల పరిధిలోని ఏక పాదం పల్లి బస్టేజ్ దగ్గర ధర్మవరం వైపు నుండి మట్టిలోడుతో వస్తున్న లారీ అలాగే తాడిపత్రి నుండి ప్రయాణికులతో వస్తున్న ఆర్టిసి బస్సును తప్పించబోయి బోల్తా పడిన లారీ ఇలాంటి సంఘటనలు ఏకపాదం పల్లి వద్ద చాలా జరిగాయని బస్సు స్టేజ్ దగ్గర మెయిన్ రోడ్డు పై ఉన్న పెద్ద గుంత కారణంగా తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజల తెలియజేశారు ఇలాంటి సంఘటన లు కొన్ని వందల సంఖ్యలో లారీలు బైకులు, ఐచర్లు ఢీ కొట్టుకోవడం మరణించడం అనధికారులకు ప్రజాప్ర నిధులకు అందరికీ తెలుసు అయినా ఏ ప్రజాప్రతి కూడా ఏ అధికారి కూడా ఇంతవరకు స్పందించలేదు ఇప్పటికైనా అధికారులైన అనదికారులైన ప్రజా ప్రతినిధులైన ఇలాంటి సంఘటనలు జరుగ కోకుండా రోడ్డు మరమ్మత్తులు చేయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నూతనంగా తేజ పిల్లల హాస్పిటల్

### ప్రారంభించిన డాక్టర్ జాస్తి సుబ్బారావు

- కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు కోదాడలో అందుబాటులోకి తేవడం అభినందనీయం-
- నాణ్యమైన వైద్య సేవలతో తేజ పిల్లల హాస్పిటల్ పేరు గడించాలి -
- పూర్తి వ్యాపార దృక్పథంతో కాక కొంతమేరకు సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి-
- అత్యాధునిక సదుపాయాలతో చిన్నపిల్లల వైద్యశాల అందుబాటులోకి రావడం అభినందనీయం-



కోదాడ,08(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలో చిన్న పిల్లలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయమని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో అశోక్ కంటి ఆసుపత్రి ఎదురు వీధిలో అపోలో మెడికల్ షాప్ వెనుక డాక్టర్.కక్కిరేణి ప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన తేజ పిల్లల హాస్పిటల్ ,స్వప్న స్కాన్ సెంటర్ లను ఆయన ప్రారంభించి మాట్లాడారు వైద్యశాలను పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా కొంతమేరకు సేవా దృక్పథంతో సేవలందించాలన్నారు. నాణ్యమైన వైద్య సేవలతో తేజ పిల్లల హాస్పిటల్ పేరు గడించాలన్నారు నాణ్యమైన వైద్య సేవలు అందించి వృత్తికి వన్నె తేవాలన్నారు. వైద్యశాల డాక్టర్ కక్కిరేణి ప్రసాద్ మాట్లాడుతూ వైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా మొదటి రెండు వారాలు ప్రతి శుక్రవారం ఓపి ఉచితంగా చూస్తామన్నారు. పిల్లలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రేడియాలజిస్ట్ డాక్టర్ స్వప్న, డాక్టర్ రామారావు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శివ, రోజా, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ కకిరేణి కిషోర్, డాక్టర్ కక్కిరేణి దివ్య, కక్కిరేణి సూర్యనారాయణ, హరిబాబు, లచ్చయ్య రావెళ్ల సీతారామయ్య ,బొల్లు రాంబాబు, గడ్డం నరసయ్య వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య




కోదాడ రూరల్,08(నిజం చెపుతాం)

ప్రొఫెసర్ జయశంకర్ గారి బడిబాట కార్యక్రమము లో భాగంగా తొగర్రాయి ప్రైమరీ స్కూల్ హరిజనవాడ యందు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలైన దయా మణి గారి ఆధ్వర్యంలో ఈ బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా జిల్లా సెక్టోరియల్ అధికారి వై రాంబాబు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సంఖ్య గణనీయంగా పెరిగేలా చూడాలని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులందిస్తున్న నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థి విద్యార్థినిలకు అందిస్తున్న ఉచిత పుస్తకములు స్కూల్ బ్యాగ్స్ రెండు జతల యూనిఫాం మరియు పోషక కరమైన మధ్యాహ్నం భోజనం ఆహారము, రాగి జావా డిజిటల్ విద్య ప్రభుత్వ స్కూలులో అందిస్తున్నారు కావున యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎక్కువ శాతం ప్రభుత్వ బడిలో పిల్లలు పంపించడం కృషి చేయగలరు అని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దయా మణి గారు తోటి ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 3 రోజు కొనసాగిన బడి పిల్లలకు వేసవి వినోదం



పోడూరు జూన్ 08,నిజం న్యూస్ (ప్రతినిధి). పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు కొత్తపేట ఎంపీపీ పాఠశాలలో గురువారం నుంచి బడిపిల్లలకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బడిపిల్లలకు సెలవుల్లో విజ్ఞాన వినోద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ బడిపిల్లలకు వేసవి సెలవులు కావడంతో పిల్లలు, సెల్ ఫోన్, టివి లకు పరిమితమై విజ్ఞానాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటినుండి పిల్లలను తీసుకొచ్చి పిల్లలకు ఆటలు, పాటలు,కథలు,చిత్రలేఖనం,ఓరిగామి,గణితంలో మెళుకవులు,చిట్టి సైన్స్ ప్రయోగాలు,మ్యాజిక్ వంటి కార్యక్రమాలు నిర్వహించి పిల్లలకు అందించుటలో ఉత్సాహన్ని, సృజి నాత్మను బయటకు తీయుటలో ఉపయోగపడుతుందాన్నారు. శనివారం సుమారు 30మంది బడిపిల్లలకు అనుభవం ఉన్న ఉపాధ్యాలు లచే ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పిల్లి ప్రసాద్, బొంతు శ్రీనివాస్, కె వెంకటేశ్వర్లు,కె నహుమ్ ప్రధానోపాధ్యాయులు కేతా నాగరాజు,తదితరులు పాల్గొని మాట్లాడారు.

# కాటమయ్య సూరమాంబ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం

### జల బిందెలతో మహిళలు భారీ ఊరేగింపు



పెన్ పహాడ్ జూన్ 8 నిజం చెప్పుతాం:

మండల పరిధిలోని తంగిళ్ళగూడెంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య సూరమాంబ గ్రామ దేవత మూర్తుల నూతన దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం గౌడ కులస్తులు మాలాధారణ స్వాములు ఘనంగా నిర్వహించినారు శనివారం వేద పండితులచే దేవతామూర్తులకు జలాభిషేకం, పసుపు, కుంకుమలు, పూలమాలలు దేవత మూర్తులకు సమర్పించి మహిళా సోదరీమణులు స్వామివారి హారతుని ఆశీర్వాదం అందుకున్నారు. నూతన దేవాలయంలో మాలాధారణ స్వాములు దేవత మూర్తులకు అభిషేకం గణపతి పూజ రోహనం దేవత మండపాదనలు గణపతి హెూమం రుద్ర హెూమం తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సంధ్యా వేళలో కాటమయ్య సూరమాంభా కళ్యాణ మహెూత్సవం, మాలాధారణ స్వాములు సమస్త గ్రామ ప్రజలు అంగరంగ వైభోగంగా కళ్యాణ మహెూత్సవము జరిపినారు. ఆదివారం ఉదయం గ్రామ దేవతలు ముత్యాలమ్మ, వనం మైసమ్మ, ఎల్లమ్మ, బలిహరణ జరుగుతుందని మాలాధారణ స్వాములు తెలిపినారు కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కమిటీ దేశ గాని శ్రీనివాస్ గౌడ్, కేశగాని నరసయ్య గౌడ్, అబ్బ గాని బిక్షం గౌడ్, కాకునూరి బిక్షం గౌడ్, అబ్బ గాని కోటయ్య గౌడ్, కానుగు శేఖర్ గౌడ్, మామిడి కోటేశ్వరరావు గౌడ్, మామిడి శ్రీనివాస్ గౌడ్, కందుల సైదులు గౌడ్, మామిడి కోటేశ్వరరావు గౌడ్, రామయ్య, సైదులు, కోటయ్య, శ్రీనివాస్, వెంకన్న, అంజయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## కోదాడ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో గేట్ వే క్రికెట్ లీగ్ 2024 ప్రారంభం

- క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరిక ధృఢత్వానికి ద్రోహత పడతాయి-
- ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ కు మంచి ఆదరణ పట్టణ సిఐ రాము



కోదాడ,జూన్08(నిజం చెపుతాం)

కోదాడ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో గేట్ వే క్రికెట్ లీగ్ 2024 కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో జూన్ 8,9 క్రికెట్ పోటీలను కోదాడ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రారంభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ పట్టణ సిఐ రాము పాల్గొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి సిఐ రాము మాట్లాడుతూక్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక ఎదుగుదల కోసం ఎంతగానో దోహదం చేస్తాయన్నారు.క్రికెట్ కేవలం ఆట కాదు ఇది మనల్ని బంధించి హద్దులు దాటి అందరిని ఒకే వేదికపైకి తీసుకువస్తుందన్నారు గేట్వే క్రికెట్ లీగ్ ఈ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తోందని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ కు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని అన్నారు వయసుతో సంబంధం లేకుండా చిన్నారులు పెద్దలు కలిసి ఆడే ఒక క్రీడా అని అన్నారు.యువ క్రికెటర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు వారి కలలను సాకారం చేసుకోవడానికి కోదాడ క్రికెట్ అకాడమీ ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుందన్నారు.కోదాడ క్రికెట్ అకాడమీ క్రికెట్ క్రీడాకారులను శిక్షణ ఇస్తున్న కోచ్ సిద్దిక్ ను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డా,,కొత్తపల్లి సురేష్, శ్రీలత మీరా,ఖాజ మియా, రాజు,జబ్బార్,బుల్లయ్య,రిజ్వానా,క్రికెట్ అసోసియేషన్ సభ్యులు అకాడమీ నిర్వాహకులు క్రీడాకారులు,క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం



కోదాడ,జూన్08(నిజం చెపుతాం)

సుదీర్ఘ కాలంగా కోర్టులలో పెండింగ్ లో వున్న కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులకు రాజీ మార్గమే రాజ మార్గమని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాం సుందర్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజీ పడతగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయని అన్నారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల గ్రామాలలోశాంతిభద్రతలు మెరుగుపడతాయని అన్నారు. ఈ సందర్భంగా కోదాడ కోర్టులలో వున్న 3,847 కేసులను లోక్ అదాలత్ లో పరిష్కారం చేసారు. 16,87,920 జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సీహెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఆర్ కే మూర్తి, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు తాటి మురళీ, నాళం రాజన్న, అర్వపల్లి పవన్, ఆవుల మల్లికార్జున రావు, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, పాలేటి నాగేశ్వర రావు, ఈదుల కృష్ణయ్య, రంజాన్ పాషా, దావీదు,ఉయ్యాల నర్సయ్య, మందా వెంకటేశ్వర్లు, బెల్లంకొండ గోవర్ధన్ , నాగుల్ పాషా , కంచర్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు కి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట,జూన్8(నిజంచెపుతాం)

ఈనాడు సంస్థల అధినేత,వ్యాపారవేత్త చెరుకూరి రామోజీరావు మృతి పట్ల ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లఅయిలయ్య యాదగిరిగుట్ట పట్టణంలో, మీడియా మిత్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల మాట్లాడుతూ రామోజీరావు మరణం తెలుగు దిన పత్రికా మీడియా వ్యాపార రంగాలకు తిరని లోటని అన్నారు.తెలుగు జర్నలిజానికి విశ్వసనీయతను తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పిన ఘనత రామోజీరావు దక్కుతుందని అక్షర వీరుడు రామోజీరావుఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

## రామోజీ మరణం తెలుగు సమాజానికి తీరనిలోటు

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్**

రాజాపేట,జూన్ 8(నిజంచెపుతాం)



మీడియా సంస్థల అధినేత,సినీ నిర్మాత, వ్యాపారవేత్త చెరుకూరి రామోజీరావు మృతి పట్ల రాష్ట్రబీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ రామోజీ కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతూ లేఖను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి పత్రికను ప్రజల ముందుకు తీసుకు వచ్చిన లెజెండరీ అన్నారు.తనకంటూ చరిత్ర లో కొన్ని పేజీలు రాసుకొని ఎన్నో సంస్థలు నెలకొల్పి అందులో వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన మహా మనిషి అన్నారు.తన కార్యక్రమాలతో సమాజంపై బలమైన ముద్ర వేసుకున్న రామోజీ రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఘనంగా కాంగ్రెస్ నేత పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవి కుమార్ జన్మదిన వేడుకలు

**జన్మదిన సందర్బంగా బ్రేడ్, పండ్లు పంపిణీ కార్యక్రమం**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 08(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ స్థానిక ఏరియా హాస్పిటల్ లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బ్రేడ్,పండ్లు పంపిణీ చేసిన సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు,మున్సిపల్ కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి.రఫీ యుద్దీన్ గోరీ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.జలీల్,గుమ్మిడేల్లి రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి పాండు,యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల వినయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన జన్మదిన కార్యక్రమంలో పాల్గొని పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని సంతోషంగా నిర్వహించారు.ఈ జన్మదిన కార్యక్రమంలో పిట్టల బాలరాజ్ కైరం కొండ వెంకటేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,భువనగిరి నియోజకవర్గ ప్రజలకు పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసేవలను అందిస్తున్నటువంటి రవి కుమార్ నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేస్తూ.. రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆ భగవంతున్ని కోరారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు,మున్సిపల్ కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి.రఫీ యుద్దీన్ గోరీ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.జలీల్,గుమ్మిడేల్లి రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి పాండు,యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల వినయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు

## అక్షర యోధుడు రామోజీరావుకు ఘన నివాళులు అర్పించిన టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 08(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రిన్స్ చౌరస్తాలోఅక్షరయోధుడు ,ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత,పద్మ విభూషణ్ గ్రహీత,చెరుకూరి రామోజీరావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అక్షరమే ఆయుధంగా తెలుగు జాతికి వెలుగులు నింపిన, పత్రిక రంగంలో నూతన ఒరవడి సృష్టించి , ఈనాడు గ్రూప్ సంస్థల స్థాపించి ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి కల్పించారని,మరియు పత్రిక మీడియా రంగానికి ఆయన మృతి తీరనిలోటని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి బార్ అసోసియేషన్ హాల్లో జరిగే జూనియర్ సివిల్ జడ్జి మోడల్ టెస్ట్ కు యువ న్యాయవాదులు అందరూ తప్పక పాల్గొని..

**ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి,భువనగిరి బార్ ప్రెసిడెంట్ బబ్బూరి హరినాథ్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 08(నిజం చెపుతాం)

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేది ఆదివారం రోజు భువనగిరి బార్ అసోసియేషన్ హాల్లో జరిగే జూనియర్ సివిల్ జడ్జి మోడల్ టెస్ట్ కు యువ న్యాయవాదులు అందరూ పాల్గొనాలని ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి భువనగిరి బార్ ప్రెసిడెంట్ బబ్బూరి హరినాథ్ యువ న్యాయవాదులను కోరుతూ..ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలోజూనియర్ సివిల్ జడ్జి (జెసిజె) మోడల్ టెస్టు భువనగిరి బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించడం జరుగుతుందని ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి,బబ్బూరి హరినాథ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు.జెసిజె పరీక్షలు రాసే అభ్యర్థులు న్యాయవాదులందరూ రేపు ఉదయం 10:30 నిమిషాలకు జెసిజే మోడల్ టెస్ట్ కు హాజరై తమ యొక్క ప్రతిభను మెరుగుపరుచుకోవాలని వారు యువ న్యాయవాదుల అందరిని పాల్గొన వల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, భార్ మాజీ అధ్యక్షులు గోదా వెంకటేశ్వర్లు,సురకంటి జంగారెడ్డి,నేహాల్ వాసిన్ మహేందర్,సురేష్, ఎస్.శారద తదితరులు పాల్గొన్నారు

## తీన్మార్ మల్లన్న గెలుపులో ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న కృషి అభినందనీయం

**తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 08(నిజం చెపుతాం)

నల్లగొండ, వరంగల్, ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న కృషి అభినందనీయమని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ కొనియాడారు శనివారం నాడు ఆయన మాట్లాడుతూ..ప్రతి పక్షాలు చేసిన పల్లి బఠాణీల అవమానాల దాడులను తిప్పి కొట్టి, బిట్స్ పిలానీ కన్నా ఓయూ, కేయూ ఇతర ప్రభుత్వ విశ్వ,విద్యాలయాలు తక్కు వేమి కాదని బలంగా వాదించి ప్రభుత్వ విశ్వ విద్యాలయాల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటి ఓయూ,కేయూ ఇతర విశ్వవిద్యాలయాల నిరుద్యోగ పట్టభద్రులను మల్లన్న వైపు నడిపించి ఆలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను మల్లన్నకు అండగా ఉండేవిధంగా ఎప్పటికప్పుడు ఉత్సాహ పరుస్తూ తీన్మార్ మల్లన్న ఘన విజయంలో భాగస్వాములైన బీర్ల ఐలన్న కృషి నిజంగా అభినందనీయని వెంకటేష్ గౌడ్ పునరుద్ఘాటించారు అదేవిధంగా తీన్మార్ మల్లన్న గెలుపులో మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యురాలు,మరియు మల్లన్న టీం ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల బాద్యురాలు బుద్దుల సునీత అక్క కృషి కూడా మరువలేనిదని పేర్కొన్నారు నియోజక వర్గంలోని ప్రతి మండలంతో పాటు మారు మూల పల్లెల్లో తండాల్లో గూడాల్లో ఉన్న పట్టద్రులను స్వయంగా కలిసి తీన్మార్ మల్లన్న గెలుపులో ముఖ్య భూమిక పోషించారని అన్నారు.

## కాంగ్రెస్ హామీ ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ లు కల్పించాలి

- **అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని జూన్ 15న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా**
- **గోడ పత్రికను ఆవిష్కరించిన జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్,జిల్లా బీసీ నాయకులు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 08(నిజం చెపుతాం)

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం కులగణన చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్.వి హోటల్ లో వివిధ బీసీ కుల,సంఘాలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం..కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే..కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే..కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. ఏది ఏమైనా..కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీ జనసభ పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు.ఇక ఈ నెల 15వ తేది ఇందిరాపార్కు దగ్గర బీసీ జనసభ తలపెట్టిన మహాధర్నాకు వివిధ బీసీ కుల,సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్,గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు అతికం లక్ష్మి నారాయణ గౌడ్, అడ్వాకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్,టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్,గుండెబోయిన సురేష్ యాదవ్,పల్లెగొర్ల రాందేవ్,మాజీ సర్పంచ్ జక్కుల వెంకటేష్, పల్లెపటి రాజు ముదిరాజ్, ఆవిషెట్టి రమేష్,మత్రి పాండు,నరాల రాజు యాదవ్,మట్ట బాలకృష్ణ గౌడ్,బత్క అశోక్,శ్రీరాం శరత్,కొల్ల యాదగిరి గౌడ్,కడారి ప్రవీణ్, కుచ్చుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తాం

**ప్రధానోపాధ్యాయులు డి స్వామి**



ఆత్మకూర్(ఎం) జూన్ 8 (నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్యం బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నం కంప్యూటర్ శిక్షణ స్పెషల్ క్లాస్ నిర్వహిస్తున్నం కావున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అడ్మిన్ జరిగితున్నాయి అని అన్నారు బడిబాట కార్యక్రమం లో పాల్గొన్న జడ్పీటీసీ నరేందర్ గుప్తా ఎంపీటీసీ మల్లారెడ్డి ఎపీసీ చైర్మన్ లక్ష్మి రహీం శ్రీను రాములు మచ్చగిరి సాయిలు రాజేందర్ గౌడ్ ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్నించే గొంతుక తీర్మార్ మల్లనను గెలిపించినందుకు ధన్యవాదాలు

**జక్కడి చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు**



సంస్థాన్ నారాయణపురం జూన్8 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి.ఖమ్మం,వరంగల్, ఉమ్మడి నల్గొండ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలకు ఎదురు నిలబడి,పేద ప్రజలకు,విద్యావంతులకు,అండగా నిలబడి ప్రశ్నించిన గొంతుక తీన్మార్ మల్లన్న అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్త అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పేద ప్రజలకు వైద్యం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంది.. యువర్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు



ధర్మవరం జూన్ 8 (నిజం చెపుతాం) పేద ప్రజలకు వైద్యం చేయడంలోనే ఎంతో సంతృప్తి ఆనందం కలదని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, ఉపాధ్యక్షులు సుకుమార్, కార్యదర్శి జయరాం, కోశాధికారి బండి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరం దాతగా కీర్తిశేషులు వెంకట లక్ష్మమ్మ, కీర్తిశేషులు చింత ఈశ్వరయ్య జ్ఞాపకార్థం వీరి కుమారుడు చింతా శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ శిబిరం యువర్ ఫౌండేషన్, నేత్రాలయ ఐ క్లినిక్ వారి ఆధ్వర్యంలో, పుష్పగిరి కంటి ఆసుపత్రి కడప వారిచే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి 146 మంది కంటి రోగులు రాగా అందులో 110 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపికైన వీరందరికీ ఉచిత రవాణా ఖర్చులు తో పాటు ఉచితంగా ఆపరేషన్, అద్దాలు కూడా పంపిణీ చేయబడుతుందని తెలిపారు. పేద ప్రజలు కూడా ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే అందరికీ కంటి వెలుగును ప్రసాదించుటకు అవకాశం కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార దర్శి నాగార్జున పిఆర్ఓ రాధాకృష్ణ డాక్టర్ సుబ్బారావు క్యాంపు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, చాంద్ బాషా, స్టార్ ఖలీల్, గరే మహేష్ బాబు, బండ్లపల్లి రంగనాథ్, పోలా ప్రభాకర్, వైకె శ్రీనివాసులు, సత్రశాల మల్లికార్జున, ఓ వి. ప్రసాద్, నామాల శ్రీనివాసులు వాసుదేవుడు ఆప్తమాలజీ టెక్నీషియన్ నాగరాజా చారి కోఆర్డినేటర్ లక్ష్మణ్ ఆదిశేషు, ఊకా సతీష్, రామచంద్ర గుప్తా, మామిళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కులపై సమరశంఖం పూరించిన కలం వీరుడు రామోజీరావు

- **రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించిన జీవీ ఆంజనేయులు**
- **పాత్రికేయ విలువలకు ప్రామాణికంగా నిలిచిన ఆదర్శమూర్తి రామోజీరావు**
- **కాబోయే మంత్రి వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**



వినుకొండ టౌన్ జూన్ 8 (నిజం చెపుతాం) పాత్రికేయ విలువలకు ప్రామాణికంగా, రాయని పెదబాలశిక్షగా నిలిచిన మహోన్నత శిఖరం ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతి, విషాదానికి గురి చేసిందన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కాబోయే రాష్ట్ర మంత్రి వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. మార్గదర్శి, ఈనాడు మొదలు అడుగుపెట్టిన ప్రతిరంగం, ప్రారంభించిన ప్రతీ వ్యాపారంలో విశ్వసనీయతే ఊపిరిగా అద్భుత ప్రయాణం సాగించిన అరుదైన విజేత రామోజీరావు అని ఘన నివాళులు అర్పించారు. జర్నలిజం అయినా, వ్యాపారం అయినా అపారమైన ముందుచూపు, పక్కా ప్రణాళికల, క్రమశిక్షణతో తన దైన విజయాలు సొంతం చేసుకున్న అజాతశత్రువు రామోజీరావు అని కొనియాడారు. శనివారం పరమపదించిన అక్షరయోధుడు రామోజీరావు పార్థివదేహానికి రామోజీఫిల్మ్ సిటీకి వెళ్లి ప్రగాఢ సంతాపం ప్రకటించారు జీవీ. కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి తన సానుభూతి తెలిపారు. అనంతరం మాట్లాడిన జీవీ ఈనాడు దిన పత్రికను సామాన్యుడి చేతిలో పాశుపతాస్త్రంగా మార్చిన ప్రజాపక్షపాతి రామోజీ అని ఈటీవీని జన గళంగా వినిపించిన అక్షరయోధుడు, అక్రమార్కులపై సమరశంఖం పూరించిన కలం వీరుడు రామోజీరావు అన్నారు. తెలుగు ప్రజలకు ఇంటి పెద్ద రామోజీరావు అని ప్రశంసించారు. పుట్టిననేలకు ప్రపంచస్థాయి గుర్తింపుతో తెలుగు ప్రజలందరూ గర్వపడేలా చేశారని, రామోజీరావు విజయాలు, ఆయన సేవా కార్యక్రమాలు, సాధించిన అరుదైన ఘనతల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాంటి వ్యక్తి మనల్ని విడిచి తిరిగి రాని లోకాలకు వెళ్లడం తీవ్ర విషాదం, తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడుని కోరుకుంటున్నట్లు తెలిపారు జీవీ ఆంజనేయులు.

## రామోజీరావుకు వినుకొండలో ఘన నివాళులు



వినుకొండ రూరల్ జూన్ 8 (నిజం చెపుతాం) ఈనాడు సంస్థల అధిపతి చెరుకూరి రామోజీరావు మరణం ఉభయ తెలుగు రాష్ట్రాల కు తీరని లోటని మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మేధావులు అభివర్ణించారు.

గత గత కొత్తకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామోజీరావు నిన్న హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.రామోజీరావు అకాల మరణాన్ని చితిస్తూ వినుకొండ మీడియా ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి వినుకొండ విలేకరులు,రాజకీయ నాయకులు, మేధావులు, కవులు,వివిధ రంగాల వరకు ఘూనా నివాళులు అర్పించారు.జోహార్ రామోజీ రావు అంటూ నినాదాలు చేశారు. అనంతరం మౌనం పాటించి రామోజీ జీవిత ప్రయాణం, ఆయన సేవలు,ఆయన ఎందరికో మార్గదర్శిగా నిలించిన విధానంపై ప్రస్తావించారు.రామోజీరావు సేవలకు ఆదర్శ ప్రాయానికి భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదే విధంగా నూజెండ్ల,ఈపురు, బొల్లాపల్లి, శావల్యాపురం మండలలోను మీడియా ప్రతినిధులు, టీడీపీ నాయకులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యమాలలో కూచి రామాంజనేయులు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వి నాయుడు, బిజెపి నాయకుడు మేడం రమేష్ జనసేన నాయకుడు కొనిజేటి నాగ శ్రీను రాయల్ ఉపాధ్యాయ సంఘం నాయకులు చంద్రజిత్ యాదవ్ బివి నాగేశ్వరరావు రోటరీ క్లబ్ అధ్యక్షులు సిరిమామిళ్ల కోటేశ్వరరావు సహాయ గవర్నర్ ఆలా శ్రీనివాసరావు చైతన్య స్రవంతి అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు జర్నలిస్టు సంఘపత్రికా ప్రకటన ఈనాడు సంస్థల అధిపతి చెరుకూరి రామోజీరావు మరణం ఉభయ తెలుగు రాష్ట్రాల కు తీరని లోటని మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మేధావులు అభివర్ణించారు కార్యక్రమంలో హాజరైన వారిలో కూచి రామాంజనేయులు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వి నాయుడు బిజెపి నాయకుడు మేడ రమేష్ జనసేన నాయకుడు కొనిజేటి నాగ శ్రీను రాయల్ ఉపాధ్యాయ సంఘం నాయకులు చంద్రజిత్ యాదవ్ బివి నాగేశ్వరరావు రోటరీ క్లబ్ అధ్యక్షులు సిరిమామిళ్ల కోటేశ్వరరావు సహాయ గవర్నర్ ఆలా శ్రీనివాసరావు చైతన్య స్రవంతి అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు జర్నలిస్టు సంఘ నాయకులు ప్రకాశరావు యార్లగడ్డ రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 164 అసెంబ్లీ స్థానాలలో విజయ దుందుభి



చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

కేక్ కట్ చేసి నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన వినుకొండ పట్టణ టైలర్ అసోసియేషన్

వినుకొండ జూన్ 8(నిజం చెపుతాం) 2024 ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీ 164 అసెంబ్లీ స్థానాలలో విజయ దుందుభి మోగించి భారతదేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో నూతన చరిత్రను రాసింది. అదేవిధంగా వినుకొండ నియోజకవర్గంలో జీవీ ఆంజనేయులు 31,700 అత్యధిక మెజారిటీ సాధించి వినుకొండ చరిత్రలోనే అత్యధిక మెజారిటీ సాధించిన శాసన సభ్యునిగా రికార్డు నెలకొల్పిన శుభ సందర్భంగా వినుకొండ పట్టణ టైలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.కె బాండ్ టైలర్ ఆధ్వర్యంలో ఏనుగుపాలెం రోడ్డులోని మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ లోని వారి కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి ఆనందోత్సవాల మధ్య సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ బాండ్ మాట్లాడుతూ యావత్ భారతదేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూసేలా 175 అసెంబ్లీ స్థానాలలో 164 స్థానాలు తెలుగుదేశం పార్టీ గెలవడం శుభ పరిణామం అన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఇంతటి భారీ విజయాన్ని నమోదు చేయడం ఒక్క నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమన్నారు చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ చంద్రబాబు పాలన కోరుకోవడం వలనే ఈరోజు ఇంతటి ప్రజా విజయం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టైలర్స్ అసోసియేషన్ కార్యదర్శి గోవిందరాజులు, రబ్బాని , తుమ్మ నారాయణ, సయ్యద్ జిలాని, అంజయ్య, వందనం ,ఖాసిం మరియు దర్జీ సోదరులు అత్యధికంగా పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సత్య కుమార్ యాదవ్ తప్పక కృషి చేస్తారు.. బిజెపి నాయకులు గిర్రాజు నగేష్



ధర్మవరం జూన్ 8 (నిజం చెపుతాం) ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ తప్పక కృషిచేసి, ఇచ్చిన మాటను తప్పక అమలుపరుస్తారని బిజెపి నాయకులు గిర్రాజు నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు 15 వార్డులో ర్యాలీ నిర్వహిస్తూ, బొడ్రాయి వినాయకుని వద్ద 101 టెంకాయలను నాయకులు, కార్యకర్తలతో కలిసి కొట్టి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధి చెందకపోవడం ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కోవడం జరిగిందని, నేడు బీసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా రావడంతో కష్టాలు తీరుతాయని వారు స్పష్టం చేశారు. మా 15 అవార్డులో సత్య కుమార్ యాదవ్కు అత్యధిక ఓట్లు వేసి మెజార్టీతో గెలిపించిన సందర్భంగా నే ఈ సంబరాలు జరుపుకుంటూ, మా వార్డులోని అందరికీ ఇంటింటా స్వీట్ అను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో సత్య కుమార్ యాదవ్ను మంత్రిగా నియమించాలని వారు రాష్ట్ర సీఎంకు విన్నవించుకున్నారు. సత్య కుమార్ యాదవ్ మంత్రి అయితే మరింత మెరుగుదలతో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ విజయం ధర్మవరం ప్రజలదని, వార్డు ప్రజల ఆనందమే మా ఆనందమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లాయర్ చంద్ర మౌళి, గిర్రాజు ప్రసాద్, మహేష్, కోటం రవి, సురేష్, శ్రీనివాసులు, భరత్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ కోసం విశేష కృషి చేసిన తోట వాసుదేవకు టూవీలర్ గిఫ్టు...



ధర్మవరం జూన్ 8 (నిజం చెపుతాం) హిందూపురం సోషల్ మీడియా పార్లమెంట్ కోఆర్డినేటర్ తోట వాసుదేవ పార్టీ కోసం చాలా కష్టపడి, విశేషంగా కృషి చేసిన వెంటనే తోట వాసుదేవకు సంద రాఘవ గుర్తించి తన వంతుగా హోండా యాక్టివ్ అనే టూ వీలర్ ను బహుమతి చేశారు. ఈ సందర్భంగా తోట వాసుదేవా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం కష్టపడి తనవంతుగా కృషి చేయడం జరిగిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో పార్టీ కోసం కష్టపడటంలో నన్ను గుర్తించి సంద రాఘవ బ్రదర్స్ వారు నాకు టూవీలర్ను బహుమతిగా ఇవ్వడం మరిచిపోలేని, మరుపురాని రోజు అని తెలిపారు. తదుపరి సంధ్యా రాఘవ బ్రదర్స్కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి.. ఏఐఎస్ఎఫ్



ధర్మవరం జూన్ 8 (నిజం చెపుతాం) ప్రభుత్వ నిబంధనలో ను అటకెక్కించి విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్, చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.


అనంతరం వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 1,42 ప్రతి పాఠశాలలో అమలుకు చర్యలు చేపట్టాలి అని,విద్యా పేరుతో కోట్ల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ, ప్రైవేట్, కార్పొరేట్ కాసులకు విద్యాశాఖ అధికారులు అమ్ముడుపోతు, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యను వ్యాపారం చేసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్న యాజమాన్యాలకి అమ్ముడుపోయిన విద్యాశాఖ అధికారులు పై చర్యలు తీసుకొని, ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కిన కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి పెట్టిన ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునపే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విడురం అన్నారు.ఫీజు నియంత్రణ చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలం అయ్యారని మండిపడ్డారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాలంటే డిస్టిక్ ఫీ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలని , ఇష్టానుసారంగా 5000 నుండి 2 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యూనిఫామ్స్, బుక్స్, ఇతర మెటీరియల్స్ విద్యాసంస్థలోనే అమ్మకానికి పెట్టినా ..పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు పై ఏఎస్ఎఫ్ నాయకులు మండిపడ్డారు. కావున వెంటనే విద్యాధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేకపోతే దశలవారి పోరాటాలను రూపొందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ రెడ్డి, నియోజవర్గ నాయకులు విజయ్ కుమార్, నరేష్, గణేష్, సాదిక్,నవీన్ తదితరులు పాల్గొన్నారు..

## రామోజీ మృతి తెలుగు జాతికి తీరని లోటు. చేనేత జాతీయ సభ్యురాలు సంకారపు జయశ్రీ, రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు..



ధర్మవరం జూన్ 8 (నిజం చెపుతాం) అభ్యుదయ మార్గదర్శి, ఈనాడు పత్రిక సంస్థ చైర్మన్, రామోజీ గ్రూపు సంస్థల అధినేత, పద్మ విభీషణ్ చెరుకూరి రామోజీరావు (88) మృతి తెలుగుజాతికి తీరని లోటు అని, ఓ మంచి వ్యక్తిని పత్రికారంగం సినీ రంగం కోల్పోవడం నిజంగా బాధాకరమని చేనేత జాతీయ సభ్యురాలు సంకారపు జయశ్రీ, రిటైర్డ్ కంటి అంతత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు పేర్కొన్న రు. ఈ సందర్భంగా వారు స్థానిక ఎన్జీవో హోం లో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సంతాప సభ పాత్రికేయులతో పాటు జయశ్రీ డాక్టర్ నరసింహులు ఆధ్వర్యంలో జరిగాయి. తొలుత రామోజీరావు చిత్రపటానికి అందరూ పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం వహించారు. అనంతరం జయశ్రీ, డాక్టర్ నరసింహులు దంపతులు మాట్లాడుతూ రామోజీరావుతో తమకున్న పరిచయాలను చెబుతూ, మద్యపాన నిషేధములో మూడు సంవత్సరాలు పాటు వారితో పాటు పనిచేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. ఒక జర్నలిజం సంస్థలు స్థాపించి వేలాదిమందికి ఉపాధి కల్పించి, ఇతర వ్యాపార సంస్థలు శని పరిశ్రమ మార్గదర్శి, ఈనాడు టీవీలలో ఉపాధి కల్పించడం ఆయనకు ఆయనే సాటి అన్నారు. నీతి నిజాయితీ కలుపుకొని రాష్ట్ర ప్రజల కోసం ఎంతో కృషిచేసి, ఎన్నో కష్టాలను ఎదురించిన మహానుభావుడు అని తెలిపారు. నేడు ఆయన అనారోగ్యంతో మృతి చెందడం, మనందరికీ తీరని లోటు అని తెలిపా రు. వారి ఆశయ సాధనాల కోసం పాత్రికేయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రముఖ కాలమిస్ట్ సామాజిక కార్యకర్త రామోజీ ఎందరికో ఆదర్శవైనారని తెలిపారు. దేశస్థాయిలో రామోజీ ఫిలిం సిటీ అందరికీ ఆదర్శమైందని తెలిపారు. వివిధ ప్రభుత్వ అధికారులు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు కూడా రామోజీ పట్ల వారు చేసిన కృషి పట్ల ఆనాడే మంచి గుర్తింపు రావడం జరిగిందన్నారు. జీవితములో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనప్పటికీ లెక్కచేయకుండా, ఒక లక్ష్యంతో, పట్టుదలతో, ఉన్నత స్థానానికి చేరుకొని, తన సంస్థలను అత్యున్నత శిఖరాల్లో అగ్రగామిగా నిలబెట్టిన మహా వ్యక్తి రామోజీ రావే అని తెలిపారు. ఆయన ఆశయాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని తెలిపారు. ఈనాడు దినపత్రిక తో పాటు వివిధ ప్రాంతీయ భాషలలో ఈటీవీ, ప్రసార మాధ్యమాలు, రామోజీ గ్రూప్ సంస్థలు ప్రియా సంస్థల పేర్లతో పచ్చళ్ళు, వంటే నూనెలు, దేశములోనే అత్యంత పర్యాటక కేంద్రంగా రామోజీ ఫిలిం సిటీ వంటి వాటిని స్థాపించి, ఒక ఉన్నత స్థానానికి చేరుకున్న వ్యక్తిగా గుర్తింపు పొందడం నిజంగా అభినందనీయమని తెలిపారు. రామోజీ ప్రతి ఒక్కరికి మార్గదర్శకుడు అని గొప్ప వ్యక్తిగా ప్రపంచ పటంలో నిలిచిపోతారని తెలిపారు. ప్రతి పాత్రికేయుడు రామోజీరావు లో గల ఆశయ సాధనాల కొరకు అకుంఠిత దీక్షితో, నీతి, నిజాయితీతో వార్తలను ప్రజలకు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## చరిత్ర మరిచిపోలేని వ్యక్తి రామోజీరావు.. టిడిపి నాయకులు



ధర్మవరం జూన్ 8 (నిజం చెపుతాం) చరిత్ర మరిచిపోలేని వ్యక్తి రామోజీరావు అని టిడిపి నాయకులు కమతం కాటమయ్య ,పరిసే సుధాకర్, మహేష్ చౌదరి, పురుషోత్తం గౌడ్, చిగిచెర్ల ఓబిరెడ్డి, భీమనేని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు టిడిపి కార్యాలయంలో రామోజీరావు మృతి పట్ల సంతాప సభను ఏర్పాటు చేశారు. అనంతరం వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి శ్రేణులు మాట్లాడుతూ రామోజీరావు అంచలంచలుగా ఎదిగి ఎంతోమంది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడని తెలిపారు. తెలుగు పాఠకులకు సినీ రంగానికి, వారి మృతి తీరని లోటు అని తెలిపారు. తొలుత ఆయన మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం వహించి, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. జర్నలిజం లో ఆయన కలం పట్టుకుంటే తిరుగు లేదని ఎంతోమంది ఆయనను బెదిరించిన అదరని, బెదరని అనివ్యక్తి రామోజీరావు అని తెలిపారు. వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని తెలిపారు. రామోజీ తన జీవితములో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా ఒక అక్షర యోధుడిగా పోరాటం చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంతో మందికి పునర్జన్మనిస్తున్న ప్రాణదాత కటుకం గణేష్

- మనిషికి జన్మనిచ్చేది అమ్మ - పునర్జన్మ నిచ్చేది రక్తదాత...
- యువకుల్లో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించిన కటుకం గణేష్..
- 4250 పైగా రక్తదాతలను సేకరించిన గణేష్..
- 17 సంవత్సరాలుగా సేవలందిస్తున్న గణేష్..
- రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉమ్మడి జిల్లా ఉత్తమ సామాజిక సేవకుడిగా అవార్డు గ్రహీత...



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 8 (నిజం చెపుతాం):సామాజిక సేవకుడు రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ తో ప్రత్యేక ఇంటర్వ్యూ...!యువతలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు చేసిన ప్రయత్నం ఫలించింది. ఇప్పటివరకు మరికొంత యువతలో ఇంకా అపోహాలు తొలగి పోలేవు రక్తదాన ఆవశ్యకతను వివరించి రక్తదాతలను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రభుత్వ పక్షాన కూడా కార్యక్రమాలు గణేష్ నిర్వహించారు. గత 17 సంవత్సరాలలో నా విన్నపానికి స్పందించి సకాలంలో రక్తదానం చేసిన దాతలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు... - నా ఆలోచన కటుకం గణేష్..! నా ఆలోచనకనుగుణంగా ముందడుగు వేసిన యువజనుల, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు మరువరానిది...ప్రాణాలు నిలిపేది రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ ప్రసాదించేది రక్తం...అందుకే రక్తదానాన్ని ప్రాణదానంతో సమానమంటారు.... - ప్రాణాలు పోసే శక్తి మనకు ఉందా..? అంతా దైవదీనం...అంటూ ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని చూసి నిట్టూరిస్తాము. కానీ ఒక రకంగా ప్రాణం పోసే శక్తి వైద్యులకే కాదు మనకు కూడా ఉందనే విషయాన్ని విస్మరిస్తున్నాము...రక్తదానంతో ఎందరికో జీవితాలను ఇవ్వగలరని, మరెందరికో పునర్జన్మను కల్పించే అవకాశం ఒక రక్తదాతకే ఉందనే విషయాన్ని యువతరం గుర్తుంచుకోవాలి.రక్తదానంపై నానాటికి యువతలో సరైన అవగాహన లేకపోవడం రక్తదానంపై భయానికి గురవడం ఇంకా ఉంది.కనుకనే ఇప్పటికీ అత్యవసర సమయాలలో సకాలంలో రక్తం అందక ఎందరో మృత్యువాతకు గురవుతున్నారు.రక్త నిధి కేంద్రాలలో సైతం రక్తం అందుబాటులో రక్తం లేకపోవడంతో అత్యవసర శాస్త్ర చికిత్సల సమయాలలో వైద్యులు సైతం శాస్త్ర చికిత్స చేసేందుకు వెనుకంజ వేస్తున్నారు.మరి అంతటి మహోన్నత రక్తదానంపై యువతలో అవగాహన కల్పిస్తూ గత 17 సంవత్సరాలలో వేలాదిమంది యువతతో రక్తదానం చేయించి రక్తదాన సంధానకర్తగా ముందుకు సాగుతున్నాను... - కటుకం గణేష్ గురించి... జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, కోరుట్ల సిటీ కేబుల్ రిపోర్టర్ కటుకం గణేష్ 2007 సంవత్సరంలో కోరుట్ల పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పటల్లో ప్రసవ సమయంలో మహిళకు సకాలంలో రక్తం అందక కొట్టుమిట్టాడుతున్న తరుణంలో



ప్రత్యక్షంగా అక్కడే ఉన్న కటుకం గణేష్ చలించి వెంటనే ఓ మిత్రునితో రక్తదానం చేయించి తల్లి బిడ్డల సుఖ ప్రసవానికి దోహదపడ్డారు.ఇలాంటి అత్యవసర సందర్భాలలో రక్తదాతలు అందుబాటులో ఉంటే ఎవరి ప్రాణాలైనా కాపాడవచ్చునే ఆయనలో ఆలోచన... - బీజం పడింది ఇక్కడే...! తన ఆలోచనకనుగుణంగా ప్రణాళిక రూపొందించుకున్న గణేష్ పట్టణంలోని యువజన, స్వచ్ఛంద సంస్థల సభ్యులను కలిసి రక్తదానంలో వారి భాగస్వామ్యతను తెలియపరిచారు.గణేష్ ఆలోచనల కనుగుణంగా పట్టణంలోని యువజన సంఘాల సభ్యులు తమ తమ రక్త నమూనా వివరాలను ఆయనకు అందించారు.రక్తనమూనాలు తెలియని వారికి ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సహకారంతో రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఇలా ఇప్పటివరకు వందలాది మంది రక్త నమూనాల వివరాలను వారి ఫోన్ నెంబర్లను సేకరించుకున్న గణేష్ నాటి నుండి నేటి వరకు ఎక్కడ రక్త దాతల విషయంలో వెనకంజ వేయలేదు గణేష్ విన్నపానికి స్పందించిన ఎందరో యువకులు రక్తదానంపై అవగాహన కల్పించుకుని స్వచ్ఛందంగా రక్తదానంపై తమ సుముఖతను తెలియపరుస్తూ తమ వివరాలను గణేష్ కు అందించారు అంతేకాకుండా అత్యవసర శాస్త్ర చికిత్సల సమయంలో, ప్రసవాల సమయంలో కూడా ప్రాణదాతలయ్యారు.ఈ ఉద్యమం కోరుట్ల పట్టణానికి పరిమితం కాకుండా జగిత్యాల, కరీంనగర్, మెట్ పల్లి, ఆర్మూర్, హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు సైతం గణేష్ విన్నపంతో రక్తదానం చేసిన దాతలు కోకొల్లలు...ఇలా 2007 సంవత్సరంలో గణేష్ ప్రారంభించిన ఈ రక్తదాన ఉద్యమం గడిచిన 17 సంవత్సరాల కాలవ్యవధిలో పలు యువజన, స్వచ్ఛంద దాతల సహకారంతో సుమారు 4250 మందికి పైగా రక్త దానాలు పూర్తయ్యాయంటే ఇదొక్క అసాధారణ కార్యక్రమం అని అనుకోక తప్పదు.ఇంతటి ఆసాధారణ కార్యక్రమాన్ని చేపట్టి రక్తదాన సంధానకర్తగా తన ఆశయాన్ని నెరవేర్చుకున్న కటుకం గణేష్...సామాజిక దృక్పథానికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా-2015 సంవత్సరంలో ఆనాటి ఆర్థిక శాఖ మంత్రి, ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉత్తమ సామాజిక సేవకుడిగా -2015 లో అవార్డును అందుకున్నారు.అలాగే ప్రొఫెసర్ జయశంకర్ స్మారక రాష్ట్రస్థాయి పురస్కారం, కాళోజీ పురస్కారం, గ్రామీణ కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కార్ అవార్డు, కోరుట్ల కు చెందిన ఈ తరం యూత్ ద్వారా బెస్ట్ బ్లడ్ మోటివేటర్-2010 అవార్డు, జగిత్యాల కళాశ్రీ వారిచే రాష్ట్రస్థాయి అవార్డు, కోరుట్ల కు చెందిన శాంతి యూత్ ద్వారా సామాజిక సేవకుడిగా ఉగాది పురస్కారం, రక్తదానంపై విశేష కృషి చేస్తూ యువతలో అవగాహన కల్పించినందుకు ఐ.బి యూత్ వారి ఆధ్వర్యంలో సినీ గేయ రచయిత



సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు పురస్కారం అందుకున్నారు.అలాగే కేరళ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో సినీ నటుడు శివారెడ్డి చేతుల మీదుగా జీవిత సాఫల్య పురస్కార్ అవార్డు అందుకున్నారు.మెట్ పల్లి స్నేహాలయ యూత్ ద్వారా రక్తదాన అవార్డు, జగిత్యాల జిల్లా యువజన సంఘాల సమితి ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు, ఆహా ఫౌండేషన్ ద్వారా సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు.కోరుట్ల ఒకినోవ మార్షల్ ఆర్ట్ వారి ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు, తెలుగు వెలుగు ఫౌండేషన్ ద్వారా జాతీయ మహానంది అవార్డును-2022 వేములవాడలో అందుకున్నారు.అంజలి మీడియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న2023 అవార్డు, జీర్డ్స్ సేవా పురస్కార్2024 అవార్డు, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్ అసోసియేషన్ వారు విశిష్ట రక్తదాన సంధానకర్త అవార్డు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మారక పురస్కార్2024 అవార్డు, అందుకున్నారు. అంతేకాకుండా ఇలా చెప్పుకుంటూ పోతుంటే కోరుట్ల పట్టణంలో రక్తదానంలో చేస్తున్న కృషిని గుర్తించి మరెన్నో అవార్డులు కటుకం గణేష్ కు వివిధ ప్రముఖులచే, స్వచ్ఛంద సంస్థలచే, యువజన సంఘాలచే, ఇలా ఎన్నో ఎన్నెన్నో అవార్డులను, ప్రశంసలను, పురస్కారాలను గణేష్ అందుకున్నారు. ప్రజల మాట.ప్రముఖుల మాట. ప్రతి ఒక్కరి నోట..! ఇంకా అదే ఉత్సాహంతో ఇప్పటివరకు కూడా సేవా రంగంలో ముందు నిలవడం నిజంగా గర్వకారణం...సాధించాలనే తాపత్రయం ఉంటే అద్భుతాలు సృష్టించగలం అనే నానుడికి తగినట్లు గణేష్ కార్యాచరణ వేలాదిమందికి ప్రాణాలు పోసిందంటే గణేష్ యొక్క కృషి,పట్టుదలను ఈ సందర్భంగా ఆయనను మనస్ఫూర్తిగా అభినందించాల్సిందే...ప్రత్యేకంగా పురస్కారాలు, ప్రశంసాలు, సన్మానాలు కన్నా గొప్పగా ప్రాణాపాయ స్థితిలో అత్యవసర సమయాల్లో సమయానికి రక్తాన్ని ఏర్పాటు చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడి వారి కుటుంబ సభ్యుల గుండెల్లో చిరకాలంగా నిలిచిపోయారు అనడానికి ఎలాంటి సందేహం లేదు... -: ఈ ఇంటర్వ్యూలో సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ మాట్లాడుతూ... ఒక మనిషికి అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడు...కాబట్టి ప్రతి యువత వయసుతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన యువకుల నుండి 50 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరు రక్తదానం చేయొచ్చు దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరో ప్రాణాన్ని కాపాడి ప్రాణదాతగా నిలబడి మీ జీవిత ధ్యేయాన్ని సాధించాలని నా విన్నపానికి స్పందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన రక్తదాతలకు మనస్ఫూర్తిగా నా యొక్క పాదాభివందనాలు తెలియజేస్తున్నాను.

## బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి





సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి జూన్ 08(నిజం చెపుతాం )నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండలం లోని దామరిగిద్ద గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు అనంతర%శీ% శాసన సభ్యులు మాట్లాడుతూ ...మన జీవితాల్లో విద్య అని చాలా ముఖ్యమని అన్నారు ,విద్య ఉంటే ఎక్కడైనా ధైర్యంగా బ్రతకోచని అన్నారు .గత ప్రభుత్వం విద్య ని పట్టించుకోలేదని కానీ మాన ప్రభుత్వం మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి విద్య పై ప్రత్యక దృష్టి పెట్టారు అని అన్నారు ..ఉపాధ్యాలు కూడా విద్యార్థులపై ప్రత్యక దృష్టి పెట్టాలని ఆదేశించారు తల్లితండ్రులు కూడా ఒకసారి ఆలోచించాలని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో ప్రొదున్న టిఫిన్ తో పాటు మధ్యన భోజనం పెడుతున్నారు అలాగే పుస్తకాలు , యూనిఫామ్ లు ఫ్రీ గా ఇస్తున్నారు , ప్రైవేట్ స్కూల్ లో పిజు కట్టి ఇబ్బందులు పడవద్దు అని అన్నారు నేను కూడా విద్య , వైద్యం పై ప్రత్యక దృష్టి తో ముందుకు వెళ్తున్నని నా ఈ 5 సంవత్సరాల టర్మ్ లో రాష్ట్రం లో ఒక మోడల్ గా చేయాలని నా కోరికని అన్నారు అలాగే గ్రామాల్లో కళ్యాణ లక్ష్మీ చెక్కులు వస్తాయని కొంత మంది తల్లిదండ్రులు తొందరగా పెళ్లి చేస్తున్నారని అలా చేయవద్దు అని అడపిల్లని బాగా చదివించాలని కోరారు ..కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులు.విద్యార్థులు. పోషకులు మరియు మండల ఎంపీటీసీ పండరీనాథ్ , మాజీ సర్పంచ్ ఉత్తమ్ రావు ,మాజీ తుషల్ రావు , కారముంగి మాజీ సర్పంచ్ గుండె రావు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మనిక్ రావు ,పి ఏ సి ఏస్ చైర్మన్ శ్రీకాంత్ సంగన్న ,మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు

## స్కూల్ పనులని తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి



సంగా రెడ్డి.నారాయణ ఖేడ్ ప్రతినిధి జూన్ 08(నిజం చెపు తాం )నియోజవర్గంలోని టి ఏస్ డోవ్వూరు తండా లో గల ప్రైమరీ పాఠశాలని తనిఖీ చేసిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాల రిపైరింగ్ నిధులు మంజూరు చేసినందున , రిపైరింగ్ పనులని తనిఖీ చేయడం జరిగింది ...విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్కోవలని ఉపాధ్యాయులని ఆదేశించడం జారింగింది పనులలో ఎలాంటి నాణ్యత తగ్గకుండా చూడాలని చెప్పడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు , సీనియర్ నాయకులు ధోవుర్ సంగన్న , మాజీ సర్పంచ్ డిగంబర్ రెడ్డి , కరముంగి మాజీ సర్పంచ్ గుండె రావు పాటిల్ , ఆర్ వీ ఎస్ ఏ ఈ సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా డివిజన్లో పాదయాత్ర

**- మేయర్ జక్క వెంకట్ రెడ్డి**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 8,(నిజం న్యూస్)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్లో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ బచ్చరాజు కలిసి మల్లికార్జున నగర్, రాఘవేంద్ర కాలనీలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.నగరంలోని అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషిచేస్తూ, ఆదర్శంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. కాలనీల్లో నెలకొన్న సిసిరోడ్డు నిర్మాణం, మంచి నీటి సరఫరా కొరకు పాత పైప్ లైన్ ఉండటంవల్ల తరచూ లీకులతో నీటి వృధా, సరిపడా నీరు అందడం లేదని కాలనీ వాసులు తెలపడంతో నూతన పైప్ లైన్ నిర్మాణం కొరకు జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేయడంతో పాటు భవిష్యత్ అవసరాల దృశ్యా గతంలో ఉన్న 40 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్, రిజర్వాయర్లకు అదనంగా మరో 90 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన రిజర్వాయర్లు నిర్మాణం చేయడం జరిగిందని వీటిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో నగర ప్రజలకు మంచి నీటి సమస్య ఉండదని పేర్కొన్నారు. విద్యుత్ స్తంబాలు పక్కకు ఒరగడంతో విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో వాటికి తక్షణమే సరిచేయాలనీ అధికారులకు సూచించారు. సమస్యలు తెలుసుకోవడం, ప్రజల బాధలు వింటూ, తక్షణ పరిష్కార చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ కొడే పోచయ్య, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్,ఏనుగు మనోరంజన్ రెడ్డి, చిర్ర సంతోష్, సత్యం,సంజీవ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకార మహోత్సవానికి ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 8,( నిజం న్యూస్)ఈటెల రాజేందర్ ని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు .మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి బిజెపి నాయకులు గొంగళ్ల బాలేష్ ఢిల్లీలో ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. “గత పదేళ్లలో మోదీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రతి రంగం అభివృద్ధి చెందడాన్ని 140 కోట్లమంది భారతీయులు చూసి మరోసారి నరేంద్ర మోడీ కి పట్టం కట్టారని తెలియజేశారు. ఈటల రాజేందర్ గెలుపుకు కృషిచేసిన మల్కాజ్గిరి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. దాదాపు 6 దశాబ్దాల అనంతరం దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజార్టీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మోదీ నాయకత్వంలో కలిసికట్టుగా పోటీచేసి గెలిచినందుకు గర్విస్తున్నాంఅని.మోదీ నేతృత్వంలో ఎన్డీయే సర్కారు పేదలు, మహిళలు, యువత, రైతులు, పీడిత, వంచిత వర్గాల ప్రజల సేవకు కంకణబద్ధమై ఉంటుంది. దేశ వారసత్వ వైభవాన్ని సంరక్షిస్తూ సర్వతో ముఖాభివృద్ధికి, ప్రతిఒక్కరి జీవన ప్రమాణా మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తుంది” తెలియజేశారు

## కృష్ణనగర్ కాలనీలో సమస్యల పై పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 8 (నిజం న్యూస్) శనివారం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ కృష్ణనగర్ కాలనీలో తాగునీరు, డ్రైనేజీ ఇతర స్థానిక సమస్యల నిమిత్తం పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం కాలనీవాసులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందికి జలమండలి శాఖకు సమన్వయం చేస్తూ, కాలనీల సమస్యల దృష్ట్యా పూర్తి సహకారం కాలనీవాసులకు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గోవులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ. యోగేష్ గౌతమ్**




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 08 (నిజం చెపుతాం) జిల్లా పరిధిలో ఎవరైనా గోవులను అక్రమంగా రవాణా చేసిన, వధించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఉదయం జిల్లా పోలీస్ అధికారులతో, పశు వైద్య అధికారులతో, విశ్వహిందూ పరిషత్ నాయకులు, పశువుల వదశాల వారితో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాను అడ్డుకొనుటకు తీసుకోవాల్సిన చర్యలు గురించి, అందులో ఉపయోగించే చట్టాలు, చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి తదితర విషయాలపై పి పి టి ద్వారా అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో గోవుల అక్రమ రవాణాను, అక్రమ వదను అరికట్టాలని ఎస్పీ తెలిపారు. కర్ణాటక నుండి గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లా పరిధిలో 02 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామన్నారు. అవి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న జలాల్పూర్ చెక్ పోస్టు, 2) కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్ లుఏర్పాటు చేశా మన్నారు. చెక్పోస్ట దగ్గర పోలీసు, వెటర్నరీ అధికారులు, ఆర్ టి ఓ స్టాఫ్ అందరు కలిసి పకడ్బందీగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి గోవుల అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లాలోని పశువుల సంతలో కోస్గి, మద్దూర్ లో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు, పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మినా వారి వివరాలు, సంబంధిత పశువైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, లేదా కంట్రోల్ రూమ్ 8712670399 కు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకోనీ గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.బక్రీద్ పండుగ వరకు సంబంధిత మండలాలలో పోలీస్ అధికారులు పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. బక్రీద్ పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి డి ఎస్ పి మహేష్, ఆర్డీవో మేఘ గాంధీ, సిఐ లు శివ శంకర్, చంద్ర శేఖర్ , రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, జిల్లా ఎస్ఐ లు, వెటర్నరీ డాక్టర్లు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ రావు మృతి పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతాపం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 8, ( నిజం న్యూస్ )రామోజీ రావు లాంటి దార్శనికులు నూటికో కోటికో ఒకరు. మీడియా సామ్రాజ్యాధినేత భారతీయ సినిమా దిగ్గజం అయినటువంటి ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనటువంటిది. ఆయన మన మధ్యన ఇక లేరు అనే వార్త చాలా బాధాకరం అని చిన్నప్పటి నుండి ఈటీవీ వార్తలు చూస్తూ, ఈనాడు పేపర్ చదువుతూ పెరిగిన జ్ఞాపకాలే గుర్తుకు వస్తున్నాయి. ఎన్నో వేల కుటుంబాలకి ఉపాది కల్పించిన దార్శనికుడు అక్షరం ఆయుధం అయితే ఎలా ఉంటదో చూపించిన లెజెండ్ అని ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నీ మర్యాదపూర్వకంగా కలిసిన కరకగూడెం మండల కాంగ్రెస్ నాయకులు

కరకగూడెం జూన్ 08 నిజం న్యూస్ ): మణుగూరు మండలం ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో కరకగూడెం మండలం రేగళ్ల గ్రామ పంచాయతీలోని మదన్నగూడెం చింతలగుంపు గ్రామాల రైతులు మరియు ప్రజల య్నెక్క పోడు భూముల సమస్య మరియు కరెంట్ విద్యుత్ సదపాయం అందించాలని అక్కడి ప్రజలతో కలిసి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజల యొక్క పూర్తి సమస్యలను క్లుప్తంగా తెలుసుకొని త్వరలో వారి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంజా వసంతరావు, ఉప సర్పంచ్ బడిష లక్ష్మి నారాయణ మండల నాయకులు తొలెం నారాయణ గారు,కార్యకర్తలు యువకులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు...

## అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



భద్రాచలం జూన్ 8 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు బడిబాట కార్యక్రమాన్ని అంగన్వాడి సూపర్వైజర్ సక్కుబాయి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సూపర్వైజర్ సక్కుబాయి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని వారికి ప్రీస్కూల్ విద్యతో పాటు సమతుల్యమైన పౌష్టికమైన ఆహారము అందించుతున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారుగర్భిణీబాలింతలకు గుడ్లు ,పాలుపోషకాహారము ,ఆరోగ్య సలహాలు అందిస్తామని అన్నారు ,పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య అందించబడుతుందని తెలిపారు ,ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ,కే వెంకటరమణ ,ఎం ఝాన్సీ ,కే కృష్ణవేణి ,హెల్పర్సహెల్పర్ సిహెచ్ పార్వతి తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు నివాళులర్పించిన సరోజినీ వృద్ధాశ్రమం



భద్రాచలం జూన్ 8 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని సరోజినీ వృద్ధాశ్రమం రేకుల షెడ్డులో ఉండి వృద్ధులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెలుసుకున్న రామోజీ గ్రూప్స్ అధినేత చెరుకూరి రామోజీ రావు 80 లక్షలతో భవన నిర్మాణం చేసి ప్రహరీ నిర్మించి, టాయిలెట్స్ కట్టి, పెద్ద టీవీలు, 20 కి పైగా బీరువా లు ఇతర సామాగ్రిని సమకూర్చారురామోజీ రావు ఉదయం స్వర్గస్తులవడంతో ఈనాడు ఈటీవీ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని అనాధలు వృద్దులు రామోజీరావు నివాళులు అర్పించడం జరిగింది.

## ఒకే రోజు 23 మంది ఆదివాసి మహిళలకు స్కానింగ్ పరీక్షలు



భద్రాచలం జూన్ 8 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది అందుబాటులో లేనప్పటికీ వైద్యుల కొరత ప్రభావంతో ఆదివాసి మహిళలకు ప్రాణాపాయం కలగకూడదన్న ఉద్దేశంతో భద్రాచలం ఐటీడీయో ప్రాజెక్ట్ అధికారి ఆదేశానుసారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్నెంట్ ముదిగొండ రామకృష్ణ ప్రత్యేక చోరువతో ఒకేరోజు 23 మంది మారుమూల ఆదివాసి గర్భిణీ మహిళలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. వివరాల్లోకెళ్తే గత సంవత్సర కాలం నుండి భద్రాచలం ఆసుపత్రి స్కానింగ్ విభాగానికి ప్రత్యేక వైద్య నిపుణులు లేకపోవడంతో మార్మూల ఆదివాసి గ్రామాలనుంచి వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ప్రత్యేక చొరవ తో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన స్కానింగ్ వైద్య అధికారిని ప్రతి వారంలో రెండు సార్లు భద్రాచలం ప్రభుత్వాసుపత్రి లోని స్కానింగ్ నిర్వహించే విధంగా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏజెన్సీ ప్రాంతంలోని 23 మంది గుత్తి కోయ గర్భిణీ మహిళలకు ఒకేరోజు స్కానింగ్ పరీక్షలు నిర్వహించి కావలసిన వైద్య సూచనలను అందించారు. పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోయినప్పటికీ ఈ ప్రాంత ప్రజలకు వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ఇతర ప్రాంతాల నుండి వైద్య బృందాన్ని పిలిపించి మరి వైద్య సేవలు అందించడంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పై ఈ ప్రాంత ప్రజలకు నమ్మకం నిలబడుతుంది. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డ నేపథ్యంలో మూడు రాష్ట్రాలకు సరిత ప్రాంతంగా ఉన్నటువంటి భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పూర్తిస్థాయిలో వైద్యుల్ని నియమించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు



ఇల్లందు జూన్ 8 (నిజం న్యూస్) ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి శనివారం ఉదయం ఇల్లందు కోర్టు ఆవరణంలోజాతీయ లోక్ అదాలత్ సందర్భంగా న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాజి పడదగిన కేసులలో ఇరు వర్గాల కక్షిదారులు కోర్టుకు వచ్చి రాజి కుదిర్చుకున్నట్లయితే సత్వర పరిష్కారం లభిస్తుందని వారి యొక్క విలువైన సమయాన్ని మరియు డబ్బుని ఆదా చేసుకో వచ్చునని అదేవిధంగా ఎవ్వరు నష్టపోకుండా ఇరు వర్గాలు గెలిచినట్లేనని ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు అప్పిలు వెళ్లే అవకాశం ఉండదని అదేవిధంగా కక్షిదారులు గ్రామస్థాయిలో పంచాయతీ నిర్వహించి రాయించుకున్న అగ్రిమెంట్లు కోర్టులో చెల్లుబాటు కావని వాటికి చట్టబద్ధత ఉండదు అని కోర్టుకు వచ్చి రాజీ పడ్డ కేసుల్లో చట్టబద్ధత ఉంటుందని కాబట్టి కక్షిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్ ప్రధాన కార్యదర్శి కే ఉమేశ్వరరావు సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్ లోక్ అదాలత్ మేంబర్ సిహెచ్ నవీన్ కుమార్ సీనియర్ న్యాయవాదులు ఎన్ చెన్నకేశవరావు తుమ్మలపల్లి ప్రభాకర్ దంతాల ఆనంద్ పి బాలకృష్ణ పప్పుల గోపీనాథ్ ఎండి కాసిం పైల జయప్రకాష్ జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రేపు ఇల్లందులో జరిగే ఇఫ్టు 5వ, మహాసభను జయప్రదంచేయండి




ఇల్లందు జూన్ 8 (నిజం న్యూస్)షేక్ యాకూబ్ షావలిజిల్లా కార్యదర్శిభారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు 5వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ!ఈరోజు జిసిసి ఆవరణలో తెలంగాణ ప్రగతిశీల లిహమాలియన్%డ% రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ హమాలీల జనరల్ బాడీ సమావేశం బోళ్ల సీతారాములు అధ్యక్షతన జరిగింది,ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాయంవెంకన్న పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు ఏరియా 5వ మహాసభకామ్రేడ్ ఎల్లన్నభవనంలో జరుగుతున్నది ఈమహాసభను జయప్రదంచేయాలని ఇల్లెందులోని కార్మిక వర్గానికి విజ్ఞప్తిచేశారు. ఈ మహాసభకు ప్రారంభ ఉపన్యాసకులుగాలి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ప్రధాన వక్తగా ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి షేక్ యాకుబ్ షావలి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసంశంకర్ పాల్గొంటారని అన్నారు ఈ జనరల్ బాడీలో హమాలి యూనియన్ నాయకులు బొల్లి రవి,మోటం సంపత్ భాజ్యా శీను రామారావు రామచంద్రు తదితరులు పాల్గొన్నారు

## ఓసి మేనేజర్ రాజేశ్వరరావు ని సన్మానించిన కాంట్రాక్ట్ కార్మికులు

### - యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన మేనేజర్ రాజేశ్వరరావు



భద్రాచలం జూన్ 8 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు:తమ జీతపు బకాయిలు ఇప్పించడంలో తమ వంతు కర్తవ్యం గా మేమున్నామంటూ సహకారం అందించిన మణుగూరు ఓసి మేనేజర్ బి రాజేశ్వరరావు ని మణుగూరు ఓసి పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులు శనివారం ఆయన కార్యాలయంలో పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సత్కరించారు,ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు మాట్లాడుతూ తామంతా మ్యాక్స్ సొసైటీలో పనిచేసేవారమని నిర్వహణ లోపంతో సొసైటీ రద్దు కావటం అనంతరం జనరల్ టెండర్ గా మార్పు జరుగుతున్న సమయంలో ఒడిదుడుకులు రావటం ఈ నే పధ్యంలో మణుగూరు ఓసి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసచారి, మేనేజర్ రాజేశ్వరరావు ఎంతగానో అండగా నిలబడ్డారన్నారు,ఈ సందర్భంగా వారికి కృతజ్ఞత పూర్వకంగా ఆత్మీయ సత్కారం నిర్వహించమన్నారు, అలాగే ఐ ఎఫ్ టి యు నాయకులు తమకు ధైర్యం చెప్పడంతో పాటు అందరినీ సమన్వయ పరిచి సమస్య పరిష్కారానికి ఎంత గానో కృషి చేశారని కష్టంలో ఉన్నప్పుడే మేమున్నామంటూ భరోసా ఇచ్చేవాడే నిజమైన నాయకుడు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు, బకాయిలు ఇప్పించడంలో బిల్లులు త్వరగతిన అయ్యేలా కృషి చేసిన ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి, ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు కి,ప్రాజెక్ట్ అధికారి బి శ్రీనివాసచారి కి, మేనేజర్ రాజేశ్వరరావు కి, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్ కి మణుగూరు ఓసి యాజమాన్యం, ఏరియా యాజమాన్యం, అకౌంట్స్ విభాగం ప్రత్యేకించి సివిల్ విభాగం అధికారులు సిబ్బంది సహకారం మరువలేనిది తెలిపారు,అందరికీ ధన్యవాదాలు తెలిపారు, కార్యక్రమంలో భాగంగా జిఎం కార్యాలయంలో మణుగూరు ఓసి కార్యాలయం సివిల్ కార్యాలయాల్లో స్వీట్లు పంచి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు,ఈ కార్యక్రమంలో సేఫ్టీ అధికారి భాస్కర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం రమేష్ బాబు, నవీన్, అవినాష్, ఎస్ పి చారి, ఐ ఎఫ్ టి యు నాయకులు నా సర్ పాషా, మంగీలాల్, సూపర్వైజర్ మల్లారెడ్డి, కాంట్రాక్ట్ కార్మికులు పి పద్మ, పి భద్రమ్మ, నంద కుమారి,రాజేశ్వరి,రమణమ్మ, డి లక్ష్మి, ఆర్ లక్ష్మి, రేణుకమ్మ, కృష్ణవేణి, శ్రీను, కిరణ్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఈనాడు రామోజీరావు మృతి పట్ల కాంగ్రెస్ ఘన నివాళులు

### - ఈనాడు రామోజీరావు మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం.




భద్రాచలం జూన్ 8 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో శనివారం రామోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా.కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్ మాట్లాడుతూ.పత్రికా రంగానికి రామోజీ రావు చేసిన సేవలనుకొనియాడారు.జర్నలిజానికి ఆయన దిక్సూచి లాంటివారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మళ్ల వెంకటేశ్వరావు,బంధం శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చింతిర్యాల సుధీర్, మణి రాంప్రసాద్,కాపుల శ్రీను, బసవరాజు,మహిళా కాంగ్రెస్ నాయకులు.సరిత,హసీనా,వసీమ,మౌనిక,జయ సేవాదళ్ అశోక్, శీలం రామ్మోహన్ రెడ్డి,ఐఎన్టీయూసీ సింగ్ నాగేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాలను దొంగిలించే ముఠాను పట్టుకున్న వన్ టౌన్ పోలీసులు

### - మూడు ఆటోలు,ఒక కారు ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం.



భద్రాచలం జూన్ 8 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో వాహన తనిఖీల నిర్వహణలో భాగంగా అన్ని వాహనాలను క్షుణ్ణంగా చెక్ చేస్తుండగా ఒక కారు అనుమానాస్పదంగా కనిపించడంతో అందులో ఉన్నవారిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందని సిఐ కరుణాకర్ తెలిపారు.కారులో ఉన్న ఏడుగురు వ్యక్తులను విచారించగా వీరు దొంగతనాలు చేస్తుంటారని తేలింది.ఈ ముఠాలో వి.ఎం బంజరు,పెనుబల్లికి చెందిన గోపి,శ్రీను అను వ్యక్తులు విద్యానగర్ కాలనీ,చుంచుపల్లిలో నివాసం ఉంటున్నారు.వి.ఎం బంజరకు చెందిన ముత్తారావు,శివరాం,కొటయ్య,గద్దల శివ,లక్మణరావులతో ముఠాగా ఏర్పడి వరుస దొంగతనాలు చేస్తున్నట్లుతెలిపారు.భద్రాచలం,పాల్వంచ,కొత్తగూడెంలో ఇళ్ల ముందు ఉన్న ఆటోలను,బైకులను,కార్లను దొంగిలించి అమ్ముకుని వచ్చిన సొమ్మును అందరూ పంచుకునేవారు.ఇలా కొత్తగూడెంకు చెందిన ఒక ఆటోను అమ్మేందుకు వచ్చి పట్టుబడినట్లు తెలిపారు.వీళ్ళు అందరూ కార్లలో తిరుగుతూ దొంగతనాలు చేయడం అలవాటుగా చేసుకున్నారని తెలిపారు.వీరందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ నకు తరలించినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.పట్టుబడిన వీరివద్ద నుండి ఒక కారు,మూడు ఆటోలు,ఒక బైకును స్వాదీనం చేసుకోవడమైనదని వెల్లడించారు.

## రైతు లేకపోతే మనుగడే లేదు డా. కృష్ణ చైతన్య స్వామి

- ప్రతి రైతు బాగుండాలని 32 రోజులుగా కఠోర దీక్ష.
- అనేక దివ్యక్షేత్రాల మట్టిని సేకరించి ప్రత్యేక పూజలు.



భద్రాచలం జూన్ 8 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆయన ఓ సాధారణ పూజారి,కానీ సమాజం కోసం ప్రతి నిత్యం శ్రమించే మహర్షి వారే డా. కృష్ణ చైతన్య స్వామి.రైతులు బాగుండాలని గత కొన్ని సంవత్సరాలనుండి మృగశిర కార్తె నాడు అనేక దివ్య క్షేత్రాల నుండి మట్టిని సేకరించి ఆ మట్టికి ప్రత్యేక పూజలు చేసి రైతులకు ఏరువాక పౌర్ణమి నాడు అందించి వారికి మంచి పంటలు పండాలని దీవిస్తున్నారు ఈ కృష్ణ చైతన్య స్వామి, ఈసందర్భంగా చైతన్య స్వామి మాట్లాడుతూ రైతు బాగుంటే లోకంబాగుంటుందని అందుకే ప్రతి సంవత్సరం రైతు శ్రేయస్సు కొరకు మృగశిర కార్తె నుండి ఏరువాక పౌర్ణమి వరకు పుణ్యక్షేత్రాల నుండి తెచ్చిన మట్టికి ప్రతిరోజు భూవరాహ పూజ చేసి ఆ మట్టిని ఏరువాక పౌర్ణమి నాడు రైతులకు అందజేస్తున్నామని అన్నారు.ఈ సంవత్సరం లక్షల మంది రైతులకు ఈ దివ్య ప్రసాదాన్ని అందించాలని నృసింహ సేవా వాహిని ఆకాంక్ష,ఎందుకంటే ఈ మధ్య కాలంలో రైతన్నల ఘోస వర్ణనాతీతంగా ఉన్నదని పంటలు పండక ఒకరు పండించిన ఆ కొద్ది పంటలకు సరైన గిట్టుబాటు ధరలు రాక ఆర్థిక ఇబ్బందులతో మరొకరు ఇలా ఎంతో మంది రైతన్నలు పంట పొలంలోనే ప్రాణాలు వదులుతున్నారని ఇకమీదట రైతన్నల కుటుంబాలు సుభిక్షంగా ఉండాలని,రైతుకు మంచి రోజులు రావాలని రైతే రాజు అన్న నినాదం నిజం కావాలని నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం ఈ మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి,శ్రీధర్ శర్మ,అర్చకులు, నృసింహ సేవా వాహిని సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయస్వామి ఆలయంలో..ప్రత్యేకపూజలు



చర్ల జూన్ 8(నిజం న్యూస్) మండలం లోని పాతచర్ల లో శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి వారి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగాస్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహించి ప్రత్యేకపూజలు నిర్వహించారుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణం సందర్భంగా అభిషేకాలు నిర్వహించారుకళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## తీన్మార్ గెలుపుతో విజయోత్సవ సంబురాలు

### - కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




భద్రాచలం జూన్ 8 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం : ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన తీన్మార్ మల్లన్న భారీ విజయం సాధించిన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్ మాట్లాడుతూ.సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా, సమస్యలపై స్పందించే గుణం ఉన్నకాంగ్రెస్ నేతగా తెలంగాణలో అందరికీ సుపరిచితులుగా ఉన్న తీన్మార్ మల్లన్న ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించి అఖండ మెజార్టీతో గెలుపొందటం సంతోషకరమన్నారు. ఓట్లేసి గెలిపించిన పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయానికి కష్టపడిన కాంగ్రెస్ శ్రేణుల శ్రమ మరువలేనిదని ప్రశంసించారు. తీన్మార్ గెలుపుతో పట్టభద్రుల ఆకాంక్షల నెరవేరుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మళ్ల వెంకటేశ్వరావు బంధం శ్రీనివాస్ గౌడ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చింతిర్యాల సుధీర్ మణి రాంప్రసాద్ కాపుల శ్రీను బసవరాజు మహిళా కాంగ్రెస్ సరిత హసీనా వసీమ మౌనిక జయ సేవాదళ్ అశోక్ శీలం రామ్మోహన్ రెడ్డి ఎన్ టి సి యు సి సింగ్ నాగేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సంతాపం



పెనుబల్లి : జూన్ 8 (నిజం చెపుతాం ) ఈనాడు అధినేత, సినీ నిర్మాత, రామోజీ ఫిల్మ్ సిటీ అధినేత పెద్దలు కీ "శే "లు రామోజీ రావు మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలి అని కోరుతూ శనివారం పెనుబల్లి మండల కేంద్రం వి యం బంజర్ రింగ్ సెంటర్ నందు పెనుబల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం తెలిపారు.జర్నలిజానికి, పత్రికలకు విలువలతో కూడిన గుర్తింపు తెచ్చారాని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ చైర్మన్ ప్రతాప్, వంగా సత్యనారాయణ, బొర్రా కోటేశ్వరరావు, పొదిల భాస్కరరావు, రామిశెట్టి రమేష్, మందడపు అశోక్, కిరణ్, బాజీ, కృష్ణ, ప్రసాద్, శ్రీను,వేముల రవి షణ్ముఖ పాల్గొన్నారు

## ప్రజాస్వామ్య విలువలకు పట్టం గట్టిన రామోజీరావు మృతి బాధాకరం

**– రాజ్యసభ సభ్యుడు, మాజీ మంత్రి తుళ్ల దేవేందర్ గౌడ్.**



మహేశ్వరం, జూన్ 8 నిజం,న్యూస్ ప్రతినిధి:ప్రజాస్వామ్య విలువలకు పట్టం కట్టిన రామోజీరావు మృతి బాధాకరమని రాజ్యసభ సభ్యుడు మాజీ మంత్రి తుళ్ల దేవేందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, తెలుగు జర్నలిజంలో శిఖరప్రాయులైన చెరుకూరి రామోజీరావు గారి మరణం నన్నెంతో కలచివేసిందని అన్నారు. ఆయన నాకు ఎంతో సన్నిహితులు, హితులు, ఆప్తులు అని తెలిపారు. సమాజానికి రామోజీరావు చేసిన సేవలు అపూర్వం, అనితరసాధ్యం అని ఆయన పేర్కొన్నారు. ఆయనొక గొప్ప విజనరీ కనుకనే ఆయన పాదుకొల్పిన మొక్కలు నేడు మహావృక్షాల్కై లక్షలాది మందికి ఆశ్రయం కల్పిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. రామోజీరావు ఏర్పరిచిన బాట ఎందరికో మార్గదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని చెప్పారు. రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



మహేశ్వరం, జూన్ 8 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం మండల పరిధిలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏ.ఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఇమామ్ గూడ శ్రీనగర్, హర్షగూడ ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తులలో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అన్నారు. మధ్యాహ్నం 12:30 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు ప్యాబ్ సిటీ ఇండస్ట్రియల్ ప్రాంతాలలో విద్యుత్ మరమ్మతులలో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## డిప్యూటీ మేయర్ మాతృమూర్తి నర్సమ్మ దశ దినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, జూన్ 8 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ మాతృమూర్తి నర్సమ్మ దశ దినకర్మ కార్యక్రమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. బాలాపూర్ గ్రామంలోని వైబీ ఆర్ గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు సూదిని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



మాడ్గుల జూన్ 08 ( నిజం చెపుతాం )మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూదిని శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



మాడ్గుల జూన్ 08 (నిజం చెపుతాం): కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం మాజీ రాజ్యసభ సభ్యుడు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కెవిపి రామచంద్రరావును హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు బొకే అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురభి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో మేదరి పవన్ కుమార్ జన్మదిన వేడుకలు

**– బియ్యం మరియు పండ్లు స్వీట్స్ పంపిణీ**



జిల్లా ప్రతినిధి: జూన్ 8 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి ఎం ఎం సి లబ్ధిదారుల సంఘం మణుగూరు ఏరియా అధ్యక్షురాలు మేదరి పద్మ తన కుమారుడు పవన్ జన్మదిన వేడుకలు శనివారం మధ్యాహ్నం అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం లో ఘనంగా నిర్వహించారు, వృద్ధుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వృద్ధులు పవన్ కు జన్మదిన శుభాకాంక్షలు తోపాటు ఆశీస్సులు అందజేశారు, వృద్ధాశ్రమానికి 50 కిలోల బియ్యాన్ని వృద్ధులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు, స్థానిక ఓసి– 2 ,బి–రిలే డంపర్ ఆపరేటర్ జల్లా రమేష్ తన వంతు కర్తవ్యం వృద్ధాశ్రమానికి పాతిక కేజీల బియ్యాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్ పాషా మాట్లాడుతూ దాతల దాతృత్వాన్ని ప్రశంసించారు,రాబోయే వర్షాకాలంలో నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల వృద్ధులు వృద్ధాశ్రమం నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, వృద్ధాశ్రమంలో పాతికమంది వరకు పండుటాకులకు ఆశ్రయం కల్పించామని దాతల సహకారంతో నిర్విఘ్నంగా ఈ కార్యక్రమం కొనసాగు తొందని సింగరేణి సేవా సమితి మరియు ఉద్యోగుల సహకారం మరువలేనిది అన్నారు,గతంలో సింగరేణి ఆధ్వర్యంలో వైద్యులు నెలకు ఒకసారి వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసే వారని కరోనాతో నిలిచిపోయిన ఉచిత మెడికల్ క్యాంప్ పునరుద్ధరించాలని వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ షేహనాజ్ సింగరేణి యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఎం ఎం సి లబ్ధిదారుల సంఘం అధ్యక్షురాలు మేదరి పద్మ,పావని సామాజిక కార్యకర్త ఏ మంగీలాల్, వెంకటేష్, వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ మెహరాజ్, భద్రం,వృద్ధులు పాల్గొన్నారు.

## కమలాపురం గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే పాయంని, కలిసిన గ్రామస్తులు





భద్రాచలం జూన్ 8 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మున్సిపాలిటీలోని గోదావరి వరద ప్రభావిత ప్రాంతం అయిన కమలాపురం గ్రామ ప్రజలు వరద ప్రభావిత సమస్యలపై ఎమ్మెల్యే పాయం ని, కలిసి గ్రామంలోని పలు సమస్యల గురించి వినతి పత్రం అందించినగ్రామస్తులు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.గోదావరి వరద వల్ల భవిష్యత్తులో ప్రజలు ఇబ్బందులు పడకుండా సమగ్రమైన సర్వే నిర్వహించి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికీ ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాను అని తెలిపిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి జూన్ 8( నిజం చెపుతాం )నియోజకవర్గంలో బీబీ పెట్ గ్రామానికి చెందిన జనార్ధన్ రెడ్డి మరియు నిజాంపేట్ మండలంలోని తుఖ్య నాయక్ తండా కి చెందిన మూడ్ జమిలి బాయ్ రైతుల గెదలు విద్యుత్ ఘాతంతో మృతి చెందడం తో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన చెక్కులను ఈరోజు శాసన సభ్యులు శ్రీ డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అందచేయడం జరిగింది కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు బీబీ పెట్ సీనియర్ నాయకులు బండారి సాయిలు , శివ రెడ్డి , తుఖ్య నాయక్ తండా మాజీ ఉపసర్పంచ్ టిఖ్య నాయక్ , రామచందర్ గార్లు మండల మరియు గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 8,( నిజం న్యూస్) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నటరాజ కూచిపూడి డాన్స్ అకాడమీ కుమారి సుప్రియ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఝేమ్ ఝేమ్ తనన, గంధము పూయరుగా, మధురాష్టకం, శ్యామలే మీనాక్షి, గరుడగమనా, సరసములాడెతేందుకు , అన్నమాచార్యకీర్తన, మామవతు సరస్వతి, మూషిక వాహన, అయిగిరినందిని మొదలైన అంశాలను కళాకారులూ ప్రదర్శించారు. మనస్వి, వసుంధర, హస,హైన్దవి, సహస్ర,, ప్రణీత, చైత్ర , సాధ్విక మొదలైనవారు ప్రదర్శించి ప్రదర్శించి మెప్పించారు.

## డీకే అరుణకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 08 (నిజం చెపుతాం) కేంద్ర మంత్రివర్గంలో పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు చోటు కల్పించాలనీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది జిల్లా బిజెపి అధికార ప్రతినిధి జి.రఘువీర్ యాదవ్ ఒక శనివారం ప్రకటనలో బిజెపి కేంద్ర నాయకత్వాన్ని కోరారు. రేపు సాయంత్రం ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏర్పాటు చేయబోతున్న కేంద్ర మంత్రివర్గంలో పాలమూరు లోక సభ సభ్యురాలు డికె అరుణమ్మ కు చోటు కల్పించాలన్నారు.డి కే.అరుణ మంత్రి పదవికి అన్ని విధాల అర్హురాలని అన్నారు. పాలమూరు ఓటర్లు మొక్కుసూటిగా ముఖ్యమంత్రిని తిరస్కరించి భారత ప్రధాని నరేంద్ర మోడీకి జోడిగా బిజెపి ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మహిళా అభ్యర్థిగా డి కె అరుణమ్మ అభ్యర్థిత్వని బలపరిచి ఎంపిగా గెలిపించారని అన్నారు. అంతే కాకుండా గతంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని,మహిళా కోటా కింద మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.మంత్రి పదవి ఇస్తే పాలమూరు అభివృద్ధి చెందడంతో పాటు బిజెపి మరింత బలపడుతుందని అన్నారు.అరుణమ్మ ను ఎంపిగా గెలిపించిన పాలమూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్షర యోధుడు ఈనాడు అధినేత రామోజీరావు కి ఘన నివాళి

**– హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 8,( నిజం న్యూస్)రామంతపూర్ ప్రధాన రహదారిలోని శివాజీ విగ్రహం వద్ద ఈనాడు అధినేత రామోజీరావు మృతికి సంతాపంగా శ్రద్ధాంజలి ఘటించారు కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చేతన హరీష్ మాట్లాడుతూ.. అక్షర యోధుడైన రామోజీరావు మరణించడం జర్నలిజానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు.రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ .. కుటుంబం సభ్యులకూ ప్రగాఢ సానుభూతి ను తెలియజేశారు కార్యక్రమంలో భాజపా మాజీ కౌన్సిలర్ తిండేరు హనుమంతరావు, భాజపా నాయకుడు గడ్డం సాయి కిరణ్, హబ్సిగూడ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లా చారి, చింతకింది ప్రవీణ్, జిల్లా శ్రీనివాస్, సోమ శ్రీనివాస్,బానోత్ రమేష్ నాయక్, అల్కాపురి సురేష్, తుమ్మల రవి, అంజయ్య పటేల్, తదితరులు పాల్గొన్నారు

## మండలంలో విస్తృతంగా బడిబాట



మాడ్గుల జూన్ 8 (నిజం చెపుతాం): ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం మాడ్గుల మండలంలో విస్తృతంగా కొనసాగుతుంది.అందులో భాగంగా మండలంలోని శనివారం దొడ్ల పహాడ్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవురుపల్లి ఉపాధ్యాయ బృందం,ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందంతో,విద్యార్థులతో కలిసి మండల విద్యాధికారి సర్దార్ నాయక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధ్యాయ బృందం ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థుల తల్లిదండ్రులకు మండల విద్యాధికారి సర్దార్ నాయక్ వివరించి చెప్పారు.ఈ కార్యక్రమంలో అవురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం నాగార్జున,సింహాచలం,శ్రీశైలం, అనురాధ, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకట్ రెడ్డి,ప్రభంజన్ రెడ్డి,శ్రీనివాసులు,గ్రామ మాజీ సర్పంచ్ గజ్జ విజయతది తరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల వెంకటేష్



మాడ్గుల జూన్ 08( నిజం చెపుతాం): కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి జడ్పిటిసి,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ శనివారం మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశాడు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై,త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఉప్పల వెంకటేష్ మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర్ రావు తో సుదీర్ఘంగా చర్చించినట్లు ఆయన తెలిపారు.

## ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మహిళలు



గండిపేట్, జూన్ 8 (నిజం చెపుతాం): హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలుపొందిన అసదుద్దీన్ ఓవైసీ నీ లంగర్ హౌస్ ఎంఐఎం పార్టీ సీనియర్ మహిళ నాయకులు సునంద, శారద లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ పాత బస్తీలో చేసిన అభివృద్ధి తోనే ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని తెలిపారు. ఎంఐఎం పార్టీకి తిరుగు లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## సంఘం రామాలయంలో అన్నదాన కార్యక్రమం



గండిపేట్, జూన్ 8 (నిజం చెపుతాం): ముచ్చుంద సంఘం రామాలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మఠాధిపతి శ్రీ రాహుల్ దాస్ బాబా మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్పదని అన్నారు ఆకలితో ఎవరు అలమటించవద్దని సంఘం రామాలయంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాబా తెలిపారు ఈ కార్యక్రమంలో గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారి ఆలయ మాజీ చైర్మన్ కోయల్కర్ గోవింద్, కోయల్కర్ శ్రీనివాస్ లింగారెడ్డి, మేస్త్రి శ్రీను, భరత్ తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల హర్ష వ్యక్తం చేసిన బొజ్జ వెంకటేష్



మాడ్గుల జూన్ 08(నిజం చెపుతాం): ఖమ్మం,నల్గొండ,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించిన సందర్భంగా మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు బొజ్జ వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వెలువడిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితలల్లో తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుపొందడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు.తీన్మార్ మల్లన్న గెలుపుతో పట్టభద్రుల సమస్యలపై శాసనమండలిలో చర్చించి సమస్యల పరిష్కారానికి చోరవ చూపుతారని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎడ్లపల్లిలో తాగునీటి ఎద్దడి పట్టించుకోని అధికారులు



మల్హర్ రావు(భూపాలపల్లి) జూన్ 8(నిజం చెపుతాం) మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో గత రెండు మూడు రోజులుగా తాగునీటి ఎద్దడి ఏర్పడిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో ఉన్న బోర్ మోటార్ నీరు అందక,మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తాగడానికి,ఇతరాత్ర అవసరాలకు ఇబ్బందులకు గురివుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు 2వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని శనివారం మహిళలు ఖాళీ బిందెలు, బకెట్లతో రోడ్డుపై ఆందోళనలు చేపట్టారు.ఇప్పటికైనా తాగునీటి సమస్యను పరిష్కరించాలని లేదంటే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## నోట్ పుస్తకాలు విక్రయాలు ఆపాలని డిఈఓకు వినతి



తొర్రూరు జూన్ 08 (నిజం న్యూస్) ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు నోట్ పుస్తకాలు స్కూల్ యూనిఫార్మ్స్ ఇతర స్టేషనరీ సామాన్లు ప్రైవేట్ పాఠశాలల్లో విక్రయాలు నిలిపివేయాలని కోరుతూ తొర్రూర్ కు చెందిన స్టేషనరీ బుక్స్ వ్యాపారులు శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంగం అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు విక్రయాలు చేపట్టడం వల్ల తమ ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విక్రయాలు చేపట్టొద్దని ఉత్తర్వులు జారీ చేసిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు పుస్తకాలు కొనాలని ఆదేశాలు జారీ చేస్తూ మెసేజ్లు పెడుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రులకు వాట్సప్ లో మెసేజ్ పెడుతూ తప్పనిసరిగా కొనాలని ఉక్కుమ్ జారీ చేస్తున్నారని ఫిర్యాదు చేశారుసంబంధిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో స్టేషనరీ వ్యాపారులు శోభన్ ఉప్పలయ్య వెంకట్ సూరిబాబు వసంత్ . చారి. సోమ సుందర్ ఉన్నారు.

## దొంగతనలకు పాల్పడుతున్న నిందితుల అరెస్టు

**- 2 తులాల బంగారం, 15 తులాల వెండి పట్టీలు మరియు 2,44,660, రూపాయలు స్వాధీనం**



రామగుండం జూన్ 8, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని,గత కొద్ది నెలలు గా మంచిర్యాల జిల్లా లోని హాజీపూర్, లక్సెట్టిపేట మండలాలలో మరియు జగిత్యాల జిల్లాల లోని పలు మండలలో జల్సా లకు అలవాటుపడ్డ నిందితుడు సులువుగా డబ్బులు సంపదించుకోవటానికి రాత్రి సమయం లో ఇంటి బయట పడుకొని ఇంటికి తాళం వేసి ఉన్న ఇండ్లను గమనించి రాత్రి పూట ఇంటి లోకి చొరబడి దొంగతనలకు పాల్పడుతున్న నిందితుని పట్టుకోవడం కోసం రామగుండం సిపి ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఉత్తర్వులు ప్రకారం మంచిర్యాల ఏసిపి పర్యవేక్షణలో మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ మరియు హాజీపూర్ ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో.. నిందితులను పట్టుకోవడం కొరకు రెండు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. నిందితులను పట్టుకోవడంలో భాగంగా ఈరోజు తేదీ 08.06.2024 రోజున మధ్యాహ్నం 01:15 గంటల సమయం లో గుడిపేట లోని ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కు పోయే దారి వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా వెంటనే అట్టి ఇద్దరు వ్యక్తులను విచారించగా వారు వారి పేర్లు ఖంభంపాటి యెసొబు ఏ అంగందుల సురేశ్ రెడ్డి ,తండ్రి పేరు రాములు, వయస్సు: 41 సంవత్సరములు కులం: మాదిగ, వృత్తి: కూలీ, ఆత్మూర్, మధిర మండలం ఖమ్మం జిల్లా అని తెలిపి గత ఆరు నెలలుగా హాజీపూర్ మండలం, లక్సెట్టిపేట మండల%శీ% లోని పలు ఇండ్లలో మరియు జగిత్యాల జిల్లాల లోని పలు మండలాలలో దొంగతనం చేసినాను అని అట్టి దొంగతనం చేసిన బంగారం, వెండి ఆభరణాలను ముమ్మడ్వార్ రాహుల్, తండ్రి పేరు నరేంద్ర, వయస్సు: 29 సంవత్సరాలు, కులం: ఔసుల, వృత్తి: గోల్డ్ స్మిత్, నివాసం: కానపూర్, సోనార్ కాలనీ, ఆదిలాబాద్ స్వంత గ్రామం పఠాన్ బోరి గ్రామం, కేలపూర్ తాలూకా, యావత్మాల్ జిల్లా, మహారాష్ట్ర అను వ్యక్తికి ఇస్తాను అని తెలపడం జరిగింది. హాజీపూర్ పోలీసు వారు అట్టి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారిని తనిఖీ చేయగా అట్టి ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి 2 తులాల బంగారం, 15 తులాల వెండి పట్టీలు మరియు 2,44,660, రూపాయలు లను జప్తు చేసి వారిద్దరిని రిమాండ్ కు తరలించనైనది.

## నిషేదిత (బీ టీ-3) నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొన్న సిపి టాస్క్ ఫోర్స్ పోలీసులు



రామగుండం జూన్ 8, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనిఇద్దరు నిందితుల అరెస్ట్ 60 కిలోల నకిలీ విత్తనాలు, స్వాదీనం కల్తీ, నకిలీ విత్తనాల రూపుమాపి రైతుకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలకు, రైతులను నట్టేట ముంచుతున్న నకీల విత్తనాల సరఫరా జీరో స్థాయికి తీసుకరావడం, సమూలంగా నిర్మలించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపిఎం టాస్కల బృందాలు, స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయడం జరుగుతుంది. నమ్మదగిన సమాచారం మేరకు సిపి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్ , ఎస్సై లచ్చన్న, సిబ్బందితో కలిసి మంచిర్యాల జోన్లోని హాజీపూర్ స్టేషన్ పరిధిలోని ముల్కల వద్ద జగిత్యాల జిల్లా కోరుట్ల నుండి మంచిర్యాల వైపు టీఎస్19 బి 7434) హీరో హెచ్ ఎఫ్ డీలక్స్ బైక్ పై వస్తున్న ఇద్దరు రెండు అనుమానిత సంచులతో వస్తున్న ఆపి రెండు సంచులను తనిఖీ చేయగా సుమారు లక్షా ఎనభై వేల 1,80,000 రూపాయల విలువైన 60 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత (బిటి-3) నకిలీ విత్తనాలు గుర్తించడం జరిగింది. అనంతరం వారిని విచారించగా వారి పేర్లు గుండవేని రాజశేఖర్, ముచ్చెర్ల సంపత్ అని అట్టి పత్తి విత్తనాలు జగిత్యాల జిల్లా కోరుట్ల కి చెందిన షాబుద్దిన్ అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి మంచిర్యాల ప్రాంతంలోని అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై తీసుకువెళు తున్నామని తెలపడం జరిగింది. నిండితుల వివరాలు గుండవేణి రాజశేఖర్ తండ్రి పేరు ఇలయ్య వయస్సు: 28, గొల్ల, ఓ సి సి: కూలీఆర్/ఓ. 2-64, కాసిపేట తుంగగూడెం ముచ్చెర్ల సంపత్ తండ్రి పేరు, చంద్రయ్య వయస్సు:27, యాదవ్, ఓ సి సి: కూలీ ఆర్/ఓ. సెల్ టవర్ దగ్గర, తుర్పు వాడ, దర్మారావుపేట, కాసిపేట. తదుపరి విచారణ నిమిత్తం నిందితులు నకిలీ గింజలను సరఫరా చేయడానికి ఉపయోగించే బైక్ మరియు నకిలీ (బీటీ) పత్తి విత్తనాలను స్వాదీన పర్చుకొని వాటిని మరియు నిందితులను హాజీపూర్ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.

## కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 08 (నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ భవన్ లో ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కిరణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య వక్తగా వచ్చినటువంటి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎన్నికల ట్రెండు ముగిసింది కానీ కార్మికుల బ్రతుకుల్లో వెలుగులు నింపుతామన్న ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాల రాస్తున్నారు, మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ, అంగన్వాడి, ఆశ, మున్సిపల్, మిడే మీల్స్, వర్కర్స్ కు కనీస వేతనాలు అమలు కావడం లేదు ఎన్నికల పేరుతో కార్మికులకు వేతనాలు పెండింగులో పెట్టడం సరైంది కాదన్నారు ఓడ ఎక్కకన్న ముందు ఓడ మల్లన్న ఓడ దాటినంక బోడ మల్లన్న అన్న చందంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నామని అన్నారు కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని కార్మికుల కనీస వేతనం 26,000 అమలు చేయాలని పిలుపునిచ్చారు. సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు రాక ఇబ్బందికి గురవుతున్నారని భవన మరియు ఇతర నిర్మాణరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా చేరే లబ్ధి అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మిక హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వివిధ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ పెండింగ్లో ఉన్న వేతనాలు వెంబడని ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కిరణ్ జిల్లా కార్యదర్శి బి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు బోయిన్ పల్లి రాము, జిల్లా రామాంజనేయులు, జిల్లా నాయకులు డి నరసింహ, ఈశ్వరయ్య, సుశాంత్, అబ్దుల్లా, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మున్సిపాలిటీలో గృహ జ్యోతి కరెంటు జీరో బిల్

**- విద్యుత్ గృహ జ్యోతి మీటర్ నంబర్ రీడింగ్ స్కాన్ చేసి**
**- గృహ జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించిన**
**- జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్**



వనపర్తి బ్యూరో జూన్ 08 నిజం చెపుతాం వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలో గృహ జ్యోతి కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. పెబ్బేరులోని 10 వార్డులో విద్యుత్ సిబ్బంది వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ విద్యుత్ గృహ మీటర్ నంబర్ రీడింగ్ స్కాన్ చేశారు.గృహ జ్యోతి ఉచిత కరెంటు జీరో బిల్ వచ్చింది.ఎలక్షన్ కోడ్ ముగించడంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలలో గృహ జ్యోతి పథకం పెబ్బేరు మున్సిపాలిటీలో జీరో కరెంటు బిల్ అమల్లోకి రావడంతో మున్సిపాలిటీ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే మెఘారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డిని సన్మానించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అమీర్. జంగయ్య



ఊరుకొండ న్యూస్ జూన్8 నిజం చెప్పుదాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ మండల కేంద్రంలో డీకే అరుణ గెలుపు కోసం రాత్రి పగలు అను తేడా లేకుండా శ్రమించి డీకే అరుణ గెలుపులో ప్రధాన పాత్ర పోషించి ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ఊరుకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అమీర్ ప్రెస్ క్లబ్ మెంబర్స్ జంగయ్య. రాజు రెడ్డి. ప్రసాద్. సన్మానించడం జరిగింది మరియు బిజెపి మండల .జిల్లా.నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడి బాట కార్యక్రమం



వెల్గటూర్ జూన్ 08(నిజం చేపుతాం ) ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం మరియు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుటకు ఏర్పాటుచేసిన బడిబాట కార్యక్రమం వెల్గటూర్ మండలంలోని జగదేవుపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి పాఠశాల లో చేర్చుకోవడం జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు మరియు మౌలిక వసతుల కల్పన ద్వారా గతంలో కంటే భిన్నంగా చాలా ప్రభుత్వ పాఠశాలలో మెరుగుపడ్డాయి.తద్వారా గ్రామాలలో ఉపాధ్యాయులు విస్తృతంగా ప్రచారం చేస్తూ ఈసారి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నారు. వీరితోపాటు పాఠశాల యాజమాన్య కమిటీలు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, యువజన సంఘాలు విద్యావేత్తలు కూడా భాగస్వాములు కావడం ద్వారా ఈ కార్యక్రమం చాలా విజయవంతంగా అమలవుతుంది

## ఉమ్మడి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం






జూన్8 (నిజం చెబుతాం ) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాలలోని రంగంపేట గ్రీన్ సిటీలో గల మాస్టర్ బ్యాడ్మింటన్ అకాడమీలో బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక ఆరోగ్యానికి కూడా ఎంతో మంచివని అందరూ సంతోషంతో ఈ క్రీడల్లో పాల్గొనాలని పేర్కొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎడ్ల మహేష్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి సుధాకర్ మరియు క్రీడాకారులు బాల బాలికలు మహిళలు ఈ క్రీడలలో పాల్గొనడం జరిగినది

## సామాజిక సేవలో మాజీ సర్పంచ్ దంపతులు

**- గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ ను అందజేసిన మాజీ సర్పంచ్ దంపతులు**
**- గ్రామానికి ఎన్నో విధాల సహాయ సహకారాలు అందిస్తున్న రావుల మమత జగదీష్ రెడ్డి దంపతులు**




తొర్రూర్ జూన్ 08 ( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా తోరూర్ మండలం కేంద్రంలోని అరిపిరాల గ్రామంలో మాజీ సర్పంచ్ రావుల మమత జగదీష్ రెడ్డి కుటుంబం గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ ను అందజేశారు.ఆ గ్రామానికి సామాజిక సేవలో ప్రతినిత్యం ముందు ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. గతంలో ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. అరిపిరాల గ్రామం నుండి కర్కాల వెళ్లే రోడ్డు కొరకు తన సొంత డబ్బులతో భూమి కొనుగోలు చేసి రోడ్డు పనులు చేయించారు. పెద్ద చెరువు ఎస్సారెస్పీ కెనాల్ కాలువ, శివాలయం ప్రహరీ గోడ, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో వాటర్ ప్లాంట్ , బీరువాలు, గ్రామంలో సిసి కెమెరాలు,సెంట్రల్ లైటింగ్, బతుకమ్మ విగ్రహం,హెల్త్ సబ్ సెంటర్ దగ్గర రేకుల షెడ్డు ఏర్పాటు చేశారు. వీటి కొరకు లక్షల రూపాయలు తన సొంత డబ్బులు ఖర్చు చేసి రావుల మమత జగదీష్ రెడ్డి గ్రామ అభివృద్ధిలో ఎంతో సహాయ పడినారు అని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లపు మల్లయ్య,డిసిసిబి డైరెక్టర్ వల్లపు లింగయ్య, సుంచు సంతోష్, చెవిటి సుధాకర్, వల్లపు ఐలోని, తోట మురళి, పాషా, అశోక్, యువజన సంఘం అధ్యక్షులు సభ్యులు గ్రామ కార్యదర్శి ఆరేళ్ల దేవయ్య, శ్రీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు చిత్రపటానికి ఘన నివాళి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ**




వేములవాడ, జున్ 8,(నిజం చెపుతాం) ఈనాడు గ్రూప్స్ సంస్థల చైర్మన్ శ్రీ రామోజీ రావు ఈ రోజు ఉదయం మరణించడం జరిగింది వారి మరణం చాల బాధాకరమైన విషయం చిన్న రైతు కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈనాడు వార్త ఏర్పాటు చేసి పెద్ద ప్రజల గొంతుగా ప్రభుత్వాలు అవైన ప్రజల పక్షాన నిలిచి సినిమాల ద్వారా బుల్లి తెర ద్వారా ఎంతో మంది కళాకారులకు జీవితాన్నిచ్చిన రామోజీరావు చిత్ర పటానికి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ , బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, బి జె వై ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మహాకాళి శ్రీనివాస్, పిన్నింటి హనుమండ్లు,వివేక్ రెడ్డి,నామాల శేఖర్, కోరేపు నరేష్,రమేష్, బిజెపి కార్యకర్తలు , నాయకులు పాల్గొనడం జరిగింది.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ



తంగళ్లపల్లి, జూన్ 8, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రెడ్డి జన సమితి (రెడ్డి సంఘం) ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించిన రెడ్డి కులస్తుల కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని, అమ్మవారి దీవెనతో అన్ని కుటుంబాలు బాగుండాలని వేడుకున్న రెడ్డి కుల బాంధవులు, ఈ కార్యక్రమంలో, భాగంగా రెడ్డి సంఘం అధ్యక్షుడు ఎడమల బాల్ రెడ్డి, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, రెడ్డి సంఘం నాయకులు పుర్మాని రామలింగారెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు గంగ రాజు రెడ్డి, ఆసాని బాల్ లింగా రెడ్డి, దోర్నాల జయరాం రెడ్డి, సందిరి సంజీవరెడ్డి, ఆసాని సత్యనారాయణరెడ్డి ఎడమల హనుమంత రెడ్డి, ఎగుమామిడి కృష్ణారెడ్డి, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు ఎడమల శ్రీధర్ రెడ్డి, గంగ హనుమంత రెడ్డి, ఎడమల ప్రతాపరెడ్డి, గంగ కృష్ణారెడ్డి, అక్క పెల్లి గంగారెడ్డి, బేంద్రం నారాయణరెడ్డి తదితర రెడ్డి కులస్తులు పాల్గొన్నారు.

## రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు అస్తమయం

**- సినీ,మీడియా రంగంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి రామోజీరావు**
**- 1974లో ఈనాడు పేపర్ ను స్థాపించి పత్రికా రంగంలో తనదైన ముద్ర**
**- ఫిలిం సిటీని ఏర్పాటు చేసి తెలుగు చలనచిత్ర రంగంలో చెరిగిపోని ముద్ర**
**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



వనపర్తి బ్యూరో జూన్ 08 నిజం చెపుతాం సినిమారంగంలో మీడియా రంగంలో అనూహ్యమైనటువంటి మార్పులు తీసుకువచ్చి ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రశ్నించే గొంతుకగా వెలుగెత్తిన అక్షర యోధుడు రామోజీరావు మరణం మీడియా రంగానికి అటు సిని రంగానికి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.తెలుగు భాషను కాపాడుకునేందుకు ప్రతి అక్షరం తెలుగులోనే రాయాలని సంకల్పించి,తెలుగు వెలుగు మాసపత్రికను స్థాపించారని ఆయన గుర్తు చేశారు.ఉషా కిరణ్ మూవీస్ ను స్థాపించి ప్రపంచ గుర్తింపు పొందిన ఫిలిం సిటీని ఏర్పాటు చేసి తెలుగు చలనచిత్ర రంగంలో చెరిగిపోని ముద్ర వేశారు మన రామోజీరావు గారు.1000 పదాల కన్నా ఒక దృశ్యం మిన్న అని భావించిన ఆయన 1995లో ఈటీవీని ప్రారంభించి 2003లో ఈటీవీ 2...24 గంటల వార్త ప్రసారాలను ప్రజలకు అందించారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రామ్మోజి రావు మృతి పట్ల ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## వికలాంగుల హక్కుల ఆత్మగౌరవం

**- తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మేకల సాంబయ్య**



స్టేట్ బ్యూరో,జూన్8,(నిజం చెపుతాం) బొట్ల సుమతి .తెలంగాణ మహిళా అధ్యక్షురాలు. తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పొన్నకంటి లలిత దేవి నియామక పత్రం 06-06-2024 నియమక పత్రం నియమిచడం ఇవ్వడం జరిగింది తెలంగాణ వికలాంగుల వేదిక. నిర్మల్ జిల్లా సోషల్ మీడియా ఇంఛార్జి నియవస్త ఈ నియామక పత్రం జారచేయడమైనది. క. జిల్లా కమిటీ, కొంగరి సాయి కృష్ణా రెడ్డి అనేక యేండ్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, నిరుద్యోగ, వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు సాధనే లక్ష్యంగా విద్య, వైద్యం, ఉపాధి, మరియు సంక్షేమ పథకాల్లో వికలాంగుల హక్కులు సాధించే దిశగా దశల వారిగా పోరాటాలు చేయుటకు తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులు ఎదుంటున్న సమస్యల పరిష్కారం కొరకు చేయవలసిందిగా కోరుచున్నాము. అందరికి అందుబాటులో ఉంటూ తెలంగాణ వికలాంగుల వేదిక హక్కులు, ఆత్మగౌరవం రాజ్యాధికారం కోసము 2016 వికలాంగుల చట్టం అందరికి అవగాహణ చేస్తూ వికలాంగుల ఆర్థిక మానసిక అభివృద్ధి కోసం అభ్యున్నతి కోసం కృషి చేస్తారని ఆశిస్తూ మన తెలంగాణ వికలాంగుల వేదిక మీ శక్తి మేరకు జాతి మనుగడ కోసం బావితరాల అభివృద్ధి కోసం ఎల్లవేళల పనిచేస్తూ రాష్